WWW.VAARTHA.COM
epaper.vaartha.com
fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

రాజమహేంద్రవరం
24-12-2022 శనివారం
సంపుటి : 28 సంచిక : 324,
పేజీలు : 12 వెల : 6.50


## కానిస్టేబుల్ అభ్యర్థుల వయో పరిమితి పెంపు

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబల్ అభ్యర్థులకు సీఎం తీపికబురు తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా కానిస్టేబుల్ భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అయితే ఈ ఉద్యోగాలకు వయో పరిమితిని పెంచాలంటూ ఆయా సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాయి. ఈ డిమాండ్లపై స్పందించిన సీఎం జగన్ కచ్చితంగా పోలీసు ఉద్యోగాలకు వయో పరిమితి పెంచుతామనిప్రకటించారు.అన్నట్లుగానే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం కానిస్టేబుల్ ఉద్యోగాలకు రెండేళ్ల వయోపరిమితిని పెంచింది.



శుక్రవారం సిక్కింలో లోయలో పడిన ఆర్మీ వాహనం

# లోయలో పడిన ఆర్మీ వాహనం

## సిక్కింలో దుర్ఘటన

2లో

### ముగ్గురు అధికారులు సహా 16 మంది జవాన్లు మృత్యువాత



# వైఎస్సార్సీకి చరమగీతం

## బొబ్బిలి సభలో చంద్రబాబు

**విజయనగరం (బొబ్బిలి):** వైఎస్సార్సీ పని అయిపోయింది,మహా ఉంటే మరో యేడాది అంతే. ముందస్తుగా ఎన్నికలకు వెళ్తే సైకో పోవడం ఖాయమని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. శుక్రవారం రాత్రి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారులు జనంతో నిండిపోయాయి. చంద్రబాబు అక్కడకు రాగానే పెద్ద ఎత్తున బాణా సంచాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజ లనుద్దేశించి ఆయన మాట్లాడారు. "రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న తీరును ప్రజలు గమనించాలన్నారు. బొబ్బిలి పులిల్లా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు

≫2

# తెలుగులోనే మనం మాట్లాడుకుందాం

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

### విజయవాడలో తెలుగుసభల వేడుకలు ఆరంభం

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక జీవన వ్యవహారాల్లో తెలుగువారు కచ్చితంగా తమ మాతృభాషలోనే మాట్లాడాలని భారతదేశ పూర్వపు ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేసారు. పరాయి భాషలపై అవగాహన అభ్యసనం అవసర మేగాని, స్వభాషను మరువకూడదన్నారు.తెలుగు భాషా,సాహిత్య పరిరక్షణను రచయితలు కనీస బాధ్యతగ స్వీకరించాలన్నారు.భాషా పరిరక్షణను ప్రజా ఉద్యమంగా చేట్టాలన్నారు.నేటి తరానికి తెలుగుభాషా మాధుర్యాన్ని అందించేందుకు నూతన మార్గాన్వేషణ జరగాలన్నారు.స్వభాషను రక్షించుకుందాం. స్వాభిమానం పెంచుకుందాం అనే నినాదంతో విజయవాడ రాజరాజనరేంద్ర(పిబి సిద్దార్థ) సభా ప్రాంగణంలో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభమయ్యాయి.ప్రపంచ తెలుగురచయితల సంఘం, కృష్ణాజిల్లా రచయితల సంఘం, తానా, ప్రపంచ సాహిత్యవేదిక, సిలికానంధ్ర, సిద్దార్థ అకాడమిల



ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

ఆధ్వర్యంలో 5వ ప్రపంచ తెలుగురచయితల మహాసభలు రెండు రోజులపాటు జరుగుతు న్నాయి. తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.దేశ విదేశాలనుంచి ఈ సభలకు భారీగా రచయిత(త్రు)లు తరలివచ్చారు. ఉభయ తెలుగురాష్ట్రాలతో సహ వివిధరాష్ట్రాలతో పాటు అమెరికా,ఆస్ట్రేలియా,దుబాయ్,ఫ్రాన్స్ ,సింగపూర్, బోట్స్‌వానా సహా పలుదేశాల సాహితీ ప్రముఖులు, భాషాభిమానులు సుమారు

≫2



# జనవరిలో స్టీల్‌ప్లాంట్ పనులు: సిఎం జగన్

**కడప, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో :** దశాబ్దాలుగా పెండింగ్‌లో రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి క్రిష్ణా జలాలను సీమకు తీసుకువచ్చిన ఘనత తమదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. గాలేరు నగరి, చిత్రావతి, గండికోట వంటి ప్రధాన ప్రాజెక్టులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ద్వార నిధులు కేటాయించి పనులు పూర్తి చేయడం వల్ల పూర్తి స్థాయి సామర్థ్యంతో ఇక్కడ నీటి నిల్వలు ఉన్నాయని పురుద్ఘాటించారు.మూడు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కడప,కమలాపురం నియోజకవర్గాల్లో

≫2



## 'నవరస నటనా సార్వభౌమ'

# సత్యనారాయణ కన్నుమూత

### ఆరు దశాబ్దాలుగా తెలుగు చలనచిత్ర రంగంలో విశేష ఖ్యాతి

### 700 పైగా చిత్రాల్లో నటించిన విలక్షణ నటుడు

### నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

### ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ సిఎంకెసిఆర్

### ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, ఎపి సిఎం జగన్, చిరంజీవి, పవన్ ప్రభృతులు

**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు కైకాల సత్యనారాయణ (87) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ..ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో శుక్రవారం తెల్లవారుజామున 4గంటలకు తుదిశ్వాస విడిచారు. కాగా కైకాల మృతితో చిత్రపరిశ్రమలో తీవ్రవిషాదం నెలకొంది. తెలంగాణ సిఎం కెసిఆర్‌తోపాటు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిరంజీవి, పవన్‌కల్యాణ్, వెంకటేష్, మోహన్‌బాబు, బ్రహ్మానందం,

≫2



హైదరాబాద్‌లో సత్యనారాయణ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న చిరంజీవి




# నేపాల్ జైలు నుంచి కిల్లర్ చార్లెస్ శోభరాజ్ విడుదల

**ఖాట్మండు, డిసెంబరు 23:** కరుడుగట్టిన నేరస్థుడు, బికిని సీరియల్ కిల్లర్‌గా పేరుగాంచిన చార్లెస్ శోభరాజ్ (78) నేపాల్‌లోని ఖాట్మండు జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యాడు. అమెరికన్ టూరిస్టు కోనీ జో బ్రాంజిచ్, అతడి కెనడా ఫ్రెండ్ లారెంట్ కారియర్‌లను హత్య చేసిన కేసులో చార్లెస్ శోభరాజ్‌కు నేపాల్ కోర్టు జీవితఖైదు విధించగా, క్షీణించిన ఆరోగ్యం, మెరుగైన ప్రవర్తన కారణంగా అతడిని విడుదల చేయాలంటూ నేపాల్ సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో చార్లెస్ శోభరాజ్‌కు శుక్ర వారం తో జైలు జీవితం నుంచి విముర్తి కలి గింది. అతడిని నేపాల్ అధికారులు ఫ్రాన్స్‌కు పంపించిఎ ేయను న్నారు. ఛార్లెస్ శోభ రాజ్ తండ్రి భారతీ



యుడు కాగా, తల్లి వియత్నాం మహిళ. అయితే భర్త నుంచి విడిపోయిన చార్లెస్ శోభరాజ్ తల్లి తర్వాత కాలంలో ఓ ఫ్రెంచ్ సైనికుడిని పెళ్లి చేసుకుంది. దాంతో చార్లెస్ శోభరాజ్‌కు ఫ్రాన్స్ పౌరసత్వం లభించింది. 1970వ దశకంలో వరుస హత్యలతో చార్లెస్ శోభరాజ్ పేరు మార్మోగిపోయింది. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల నుంచి వచ్చే టూరిస్టులను లక్ష్యంగా చేసుకుని, వారికి డ్రగ్స్ ఇచ్చి మత్తులో ముంచేయడం, అందినంత దోచుకోవడం, ఆపై వారిని తగలబెట్టడం చేసేవాడు. మొత్తంమీద20 వరకు హత్యలు చేశాడు. థాయ్‌లాండ్‌లోని పట్టాయా బీచ్‌లో ఆరుగురు మహిళలను ఇలాగే హతమార్చాడు. వారందరూ బికినీలు ధరించిన స్థితిలో విగతజీవులుగా పడిఉన్నారు. అప్పటినుంచి చార్లెస్ శోభరాజ్‌కు బికినీ కిల్లర్ అనే పేరు స్థిరపడిపోయింది. ఓ సారి ఢిల్లీలో ఫ్రెంచ్ విద్యార్థులకు మత్తుమందు ఇచ్చిన కేసులో తీహార్ జైలుకు వెళ్లాడు. అయితే తన పుట్టినరోజు అని చెప్పిజైలు అధికారులకు నిద్రమాత్రల పొడి కలిపిన స్వీట్లు, కేకు ముక్కలు ఇచ్చి, వారు మత్తుకు గురయ్యాక జైలు నుంచి పారిపోయాడు. ఈ ఘటన 1986లో జరిగింది. అయితే ఈ ఘటన జరిగిన 22 రోజులకే శోభరాజ్‌ను మధుకర్ జెండే అనే పోలీసు అధికారి గోవాలో పట్టుకున్నాడు. ఓ రెస్టారెంట్‌లో శోభరాజ్‌ను అదుపులోకి తీసుకోగా, ఆ రెస్టారెంట్ వారు ఆ పోలీసు అధికారి గౌరవార్థం జెండే ప్లాటర్ పేరుతో ఓ వంటకాన్ని కూడా అతిథులకు వడ్డించడం ప్రారంభించారు. ఇక మళ్లీ జైలుకు వెళ్లిన చార్లెస్ శోభరాజ్ 1997లో విడుదలయ్యాడు. ఫ్రాన్స్‌కు వెళ్లిపోయాడు. తన హత్యలకు సంబంధించిన వివరాలను మీడియాకు భారీ మొత్తానికి అమ్ముకునేవాడు. తనను ఇంటర్వ్యూ చేసినందుకు అత్యధిక మొత్తాల్లో డబ్బు వసూలు చేసేవాడు. ఆ తర్వాత 2003లో చార్లెస్ శోభరాజ్‌ను నేపాల్‌లో ఓ కాసినోలో అరెస్ట్ చేశారు. అమెరికా, కెనడా టూరిస్టులను హత్య చేశాడని నిర్ధారణ కావడంతో కోర్టు జీవితకాల ఖైదు విధించింది. ఇప్పుడీ కేసులోనే శోభరాజ్ రిలీజ్ అయ్యాడు. చార్లెస్ శోభరాజ్, వియత్నాం తల్లి, భారత్‌కు చెందిన తండ్రికి పుట్టినప్పటికీ, వారు కొద్దికాలంలోనే విడిపోవడంతో సవతి తండ్రి అయిన ఫ్రెంచి సైనికుడి పెంపకంలో పెరిగాడు. అయితే తల్లికి, ఫ్రెంచి సైనికుడికి పుట్టిన పిల్లలను బాగా చూసుకుంటూ, తనను నిర్లక్ష్యం చేస్తున్నారన్న భావన అతడిలో వయసుతో పాటే పెరిగిపెద్దదయింది. క్రమేపీ అతడిని నేర ప్రవృత్తి వైపు నడిచేలా చేసింది.

# పార్లమెంటు శీతాకాల సమావేశాలు నిరవధిక వాయిదా



## ఇండోచైనా సరిహద్దు ఉద్రిక్తతల పైనే వాడివేడి నిరసనలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదాపడ్డాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధంకర్‌లు ఇరువురు కూడా సభలను నిరవధిక వాయిదావేస్తున్నట్లుప్రకటించారు. ఈనెల ఏడవ తేదీ ప్రారంభం అయిన పార్లమెంటు శీతాకాలసమావేశాలు వాస్తవానికి 29వ తేదీవరకూ జరగాల్సి ఉంది. అయితే వారం రోజులు ముందుగానే అంటే శుక్రవారం నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాజ్యసభలో సభా కార్యక్రమాలు 102 శాతం ఉత్పాదకతతో జరిగాయని ఉపరాష్ట్రపతి కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. మొత్తం 64 గంటల 50 నిమిషాలపాటు 13సార్లు సమావేశం అయిందని ధంకర్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్‌నేత మల్లిఖార్జున్‌ఖర్గేలు సభలో పాల్గొన్నారు. లోక్‌సభ పరంగా సభలో 13సార్లు సమావేశాలుజరిగాయి. మొత్తం 62 గంటల 42 నిమిషాలు ఉత్పాదకత పెరిగిందని స్పీకర్ ఓంబిర్లా వెల్లడించారు. సభాపరంగా పనితీరు 97శాతం ఉత్పాదకతతో పనిచేసినట్లు తెలిపారు.మొత్తంగా 18 గంటల 48 నిమిషాలపాటు లోక్‌సభలో అంతరాయాలు జరిగాయని ఆయన అన్నారు. కొవిడ్, వాతావరణ మార్పులపై చర్చలుజరిగాయని వాతావరణ మార్పులపై చర్చలు అసంపూర్తిగానే మిగిలినట్లు తేలింది. ఇక ఉభయసభల్లో ఎక్కువ అంతరాయాలు నెలకొన్నాయి. వాడివేడిగా నిరసనలు, నినాదాలు కూడా చోటు చేసుకన్నాయి. అరుణా చల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో నెల కొన్న సరిహద్దు ఘర్షణలపైనే చర్చలు జరపాలని ప్రధాన ప్రతిపక్షాలన్నీ పట్టు బట్టాయి. ఇక సభల్లో ఎస్‌టి ఉత్తర్వులు 1950కి సవరణలు ఆమోదం పొందాయి. వన్యమృగ సంరక్షణ సవరణబిల్లు 2021, ఇంధన సంరక్షణ సవరణబిల్లు 2022, యాంటీ మారిటైమ్ పైరసీబిల్లు 2019కి సవరణలు ఆమోదం పొందాయి. విపక్షాలనిరసనలతో ఉభయసభలు అనేకసార్లు వాయిదాలు పడ్డాయి. వాణిజ్యమంత్రి పియూష్ గోయల్ జనవిశ్వాస్ కేటా యింపుల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. స్వల్ప నేరాలను శిక్షార్హమైనవిగా పొందుపరచడాన్ని మిన హాయించడంపై ఈ బిల్లునుప్రవేవపెట్టారు. టిఎంసి ఎంపి మహువా మొయిత్రా చేసిన పప్పు వ్యాఖ్యలు సభలో కలకలం రేపాయి. చైనా మరికొన్ని దేశాల్లో కొవిడ్‌కేసులు ఉధృతిపై కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయలోక్‌సబలో నివేదిక ఇచ్చారు. దేశంలోకూడా కొవిడ్‌ప్రమాణాలను మళ్లీ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక బీహార్ బిజెపి ఎంపిలు పార్లమెంటులోని గాంధీ విగ్రహం వద్ద బీహార్‌లోని హూచ్ విషాదంలో మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. సుమారు 30 మంది కల్తీ మద్యంసేవించి సారన్ జిల్లాలో చని పోయారని వారికి పరిహారం చెల్లిం చాలని పట్టు బట్టారు. ఇక విద్యుత్ రంగాన్ని ప్రైవేటీ కరించ డంపై వామపక్ష పార్టీలకు సంబంధించిన ఎంపిలు గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వ హించారు. కొవిడ్‌కేసులు ఉధృతితో ఎంపిలు, ఇతర సిబ్బంది అధికారులు మొత్తం మాస్క్‌లు ధరించి పార్లమెంటుకు వచ్చారు. మాస్క్‌లతో రాని వారికి సిబ్బంది మాస్క్‌లను కూడా అందచేసారు. అలాగే దేశంలోని కొన్ని యూనివర్సిటీల్లో అధికారిక భాషగా హిందీని అమలుచేయడంపైనా ఉభయ సభల్లో నిరసనలు వ్యక్తం అయ్యాయి. సెంట్రల్ యూనివర్సిటీల్లో హిందీభాషను నిర్బం ధంగా రుద్దుతున్నారని సభ్యులు ఆరోపించారు. చివరిరోజువరకూ కూడా ఉభయ సభల్లో సభ్యులు భారత్‌చైనా సరిహద్దుల్లోని ఉద్రిక్తతలపై చర్చలు జరపాల్సిందేనని పట్టుబట్టారు. దీనితో అనేకసార్లు ఉభయసభలు కూడా వాయిదా పడ్డాయి.

# రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాల సరఫరా

**న్యూయార్క్, డిసెంబరు 23:** ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో ఉత్తరకొరియా కూడా పరోక్షంగా తలదూర్చింది. మాస్కోకు మద్దతుగా ఈ యుద్ధంలో పాల్గొన్న వాగ్నార్‌ప్రైవేటు సైన్యానికి ఉత్తరకొరియా ఆయుధాలను సరఫరాచేస్తోందని అమెరికా ఆరోపించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెఫ్‌గా పనిచేస్తున్న ప్రిగోజిన్ నేతృత్వంలోని వాగ్నార్ ప్రైవేటు సైన్యానికి ఉత్తరకొరియా ఆయుధసరఫరాచేస్తోంది. కొన్నాళ్లనుంచి ఉక్రెయిన్‌లో ఆపరేషన్‌నిమిత్తం వాగ్నార్‌గ్రూపు ఆయుధ సరఫరాదారులకోసం ప్రపంచ వ్యాప్తంగా గాలిస్తోందని, ఇటీవలే ఉత్తరకొరియా తొలివిడత ఆయుధాలను సరఫరాచేసిందని అమెరికా ధృవీకరించింది. వీటికి చెల్లింపులు కూడా జరిగాయని, వీటిల్లో ఆక్రమణలకు ఉపయోగించే రాకెట్లు, క్షిపణులున్నాయని వాగ్నార్‌గ్రూప్‌ప్రతినెలా సుమారు వందమిలియన్ డాలర్లు వెచ్చిస్తోందని అమెరికా ఉటంకించింది. ప్రపంచ వ్యాప్తంగా రష్యాను ఏకాకిచేయడంతో పుతినే ఆయుధ సాయంకోసం ఉత్తరకొరియాను ఆశ్రయించారని శ్వేతసౌధంప్రతినిధి జాన్‌కెర్బీ అన్నారు. ఈ విషయంపై వాగ్నార్‌గ్రూప్ అధిపతి పుతిన్ చెఫ్‌గా పేరున్న ప్రిగోజిన్ స్పందించారు. అది తప్పుడు ప్రచారమని కొట్టిపారేశారు. మరోవైపు ఉత్తరకొరియా విదేశీ



వ్యవహారాలశాఖకూడా ఈప్రచారం ఆధారరహితమని వెల్లడించింది. ఉత్తరకొరియానుంచి ఎప్పుడూ ఆయుధాలు రష్యాకువెళ్లలేదని తెలిపింది. కొన్ని నెలలనుంచి అమెరికా భద్రతా నిపుణులు ఉత్తరకొరియానుంచి రష్యాకు ఆయుధాలు చేరుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆయుధాలను మధ్యప్రాచ్యం, ఉత్తరాఫ్రికా మీదుగా రష్యాకు చేరవేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వాగ్నార్ పిఎంసి రష్యాప్రైవేటు సైన్యం. వాస్తవానికి ఈపేరుతో ఏకంపెనీ కూడా రిజిస్టరుకాలేదు. రష్యాసైన్యానికి చెందిన మాజీ లెఫ్టినెంట్ కల్నర్ దిమిత్రి ఉట్కిన్ ఈసంస్థను ప్రారంభించాడు. జర్మనీ నీయంతకు ఇష్టమైన ఒపేరా కంపోజర్ వాగ్నార్‌పేరిట ప్రారంబించినట్లు రికార్డులున్నాయి. ఉట్కిన్‌ప్రిగోజిన్‌కు మధ్య అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. ప్రిగోజిన్ వ్యాపార లక్ష్యాలు, క్రెమ్లిన్ జాతీయ లక్ష్యాలమధ్య సారూప్యత ఉండటంతో వాగ్నార్ సంస్థకు ఎదురులేకుండాపోయింది. వాగ్నార్‌బృందంలో అత్యధికంగా మాజీ సైనికులే ఉంటారు. వీరికి కొన్ని సందర్భాల్లో సాధారణ రష్యాసైనికులకంటే ఎక్కువ చెల్లింపులు జరుపుతారు.




# నన్ను గాడిదలా తయారు చేశారు పాక్ మంత్రి భుట్టో

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఐక్యరాజ్యసమితిలో భారత ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో ఇటీవల వార్తల్లో నిలిచిన సంగతి విదితమే. ఇదే సమయంలో ఆయన విదేశీ పర్యటనలపై స్వదేశంలోనూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా వీటిపై స్పందించిన ఆయన, తనను తాను గాడిదలా అభివర్ణించుకున్నారు. సొంత ఖర్చుతోనే విదేశీ ప్రయాణాలు చేస్తున్నానని, తన విదేశాంగ శాఖ తనతో గాడిదలా పనిచేయించుకుంటోందని వ్యాఖ్యానించారు. అమెరికాలో పర్యటిస్తున్న ఆయన పాక్ జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొంతకాలంగా పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఇటువంటి సమయంలో బిలావల్ భుట్టో విదేశీ పర్యటనలు చేస్తున్నారంటూ వచ్చిన విమర్శలపై ఆయన స్పందిస్తూ, సొంతంగా ప్రయాణ టిక్కెట్లు, హోటల్ బిల్లులు చెల్లించే ఏకైక విదేశాంగ మంత్రి నేనే కావచ్చు. తమ దేశం, ప్రజలపై ఎటువంటి భారాన్ని వేయడం లేదు. ఒకవేళ ఖర్చులు పెట్టినా, విదేశాంగ మంత్రిగా ఈ పర్యటన నా ప్రయోజనం కోసం కాదు. పాకిస్థాన్‌కు లబ్ధి చేకూర్చేందుకే. చాలా శ్రమిస్తున్నా. ఇతరులు మాత్రం సరదా పర్యటన కోసం విదేశాలకు వెళ్తారు. వీళ్ల మాత్రం నన్ను గాడిదలా పనిచేసేలా చేశారు అని వివరించారు. అయితే పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ఆయన న్యూయార్క్‌లో అరెస్టయ్యారంటూ సామాజిక మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి ముంతాజ్ జెరా బలోచ్ ఆ ప్రచారాన్ని ఖండించారు. అవన్నీ అబద్ధాలని, వాస్తవ విరుద్ధాలని స్పష్టం చేశారు. అధికారిక పర్యటనలో భాగంగానే ఆయన అమెరికాలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు.

# 'చైనాలో కేసులతో మనం భయపడక్కర్లేదు'

## మార్గదర్శకాలను విడుదల చేసిన కేంద్ర ఆరోగ్యశాఖ

**చైనా, డిసెంబరు 23:** చైనాలో కరోనా ఇన్ఫెక్షన్ కేసులు భారీగా పెరిగిపోతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలనూ అప్రమత్తం చేసింది. మస్క్‌లు విధిగా ధరించడం, శానిటైజర్లను ఉపయోగించడం, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సంచరించకపోవడం, భౌతిక దూరం ఇలాంటి చర్యలను పాటించాలంటూ కేంద్ర ఆరోగ్య శాఖ కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. కాకపోతే ఇవి ముందు జాగ్రత్త కోసం చేసినవే. చైనాలో కేసుల తీవ్రతను చూసి మనం భయపడిపోవనక్కర్లేదని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు ఆధారంగా ఉన్న కీలక గణాంకాలను వారు ప్రస్తావిస్తున్నారు. ఈ నెల 21 నాటికి రోజువారీ సగటు కేసుల సంఖ్య 139గానే ఉంది. 2020 మార్చి 31 తర్వాత ఇదే అత్యంత కనిష్టస్థాయి. కరోనా మూడో విడతలో 2021 డిసెంబరు 16 నుంచి కేసులు వెలుగుచూశాయి. కానీ 10 రోజుల తర్వాత డిసెంబర్ 26 నుంచి పెరుగుదల కనిపించింది. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి మన దగ్గర లేదు. నెల క్రితంతో చూస్తే ప్రస్తుతం వారం వారీ సగటు కొత్త కేసులు 30 శాతం తక్కువగా ఉన్నాయి. గరిష్టంగా 100 కేసులకు మించి నమోదు కావడం లేదు. కేరళలో 67, మహారాష్ట్రలో 22, కర్ణాటకలో 19 కేసులే వస్తున్నాయి. అయితే మన దగ్గర మరణాల రేటు మొదటి రెండు విడతల కంటే మూడో వేవ్‌లో తక్కువగా ఉంది. మొదట ఆల్ఫా వేరియంట్‌లో 1.25 శాతం, రెండో విడత డెల్టా వేవ్‌లో 1.07 శాతం, మూడో విడత కరోనా ఒమిక్రాన్ వేవ్‌లో మరణాల రేటు 0.36శాతం చొప్పున నమోదైంది. ప్రస్తుతం మరణాలు నమోదు కావడం లేదు. మన దగ్గర గతంతో పోలిస్తే కరోనా నిర్ధారణ పరీక్షలు పెద్దగా నిర్వహించడం లేదు. పరీక్షల కోసం ఎవరూ ముందుకు రావడం లేదు. లక్షణాలు చాలా స్వల్పంగా ఉండడంతో ప్రజలు సాధారణ ఔషధాలను తీసుకుంటున్నారు. పరీక్షల కోసం, వైద్యుల వద్దకు రావడం లేదు. కనుక ఇవన్నీ లెక్కల్లోకి రావడం లేదన్న అభిప్రాయం ఉంది. మన దగ్గర ఇప్పటికే మూడు విడతలు కరోనా వ్యాప్తి చెందడం, దాదాపు అందరూఏ ఇన్ఫెక్షన్ల బారినపడడం, ఎక్కువ మంది రెండు డోసుల టీకాలు తీసుకోవడంతో రోగ నిరోధక శక్తి బలంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. కనుక మనకు మరో విడత కరోనా రిస్క్, మరణాల రేటు అంతగా ఉండకపోవచ్చన్న విశ్లేషణ వినిపిస్తోంది. రెండు డోసుల టీకా తీసుకున్న వారు బూస్టర్ డోస్ తీసుకోవాలని సూచిస్తున్నారు. దీనికి తోడు కరోనా నివారణ చర్యలను అనుసరించడం ద్వారా నిశ్చితంగా ఉండొచ్చని సూచిస్తున్నారు. చైనాలో ఇంతవరకు ఏ వేవ్‌లోనూ పెద్దగా కేసులు రాలేదు. అక్కడి ప్రభుత్వం జీరో కొవిడ్ విధానం పేరుతో ఒక్క కేసు నమోదైనా, సదరు ప్రాంతంలో పూర్తిగా లాక్‌డౌన్ అమలు చేసింది. దీంతో అక్కడి జనాభాలో ఎక్కువ మంది ఇన్ఫెక్షన్ బారినపడలేదు. చైనాలో స్థానికంగా తయారైన టీకాలను ప్రజలకు ఇచ్చారు. ఆ టీకాలు సమర్థవంతమైనవి కావని అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఈ పరిణామాలే ఇప్పుడు అక్కడ పరిస్థితి తీవ్రతకు కారణాలు.



# ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని త్వరలో ముగిస్తాం: పుతిన్ ప్రకటన

**మాస్కో, డిసెంబరు 23:** ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని వేగంగా ముగించాలనుకుంటున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. మాస్కోలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ సంక్షోభాన్ని ముగించడమే మా లక్ష్యం. మేము ఇందుకోసం కష్టపడుతున్నాం. యుద్ధం ముగింపు దశకు వచ్చిందని నిర్ధారించుకోవడానికి యత్నిస్తున్నాం. దీనికి త్వరలోనే మెరుగ్గా ముగిస్తాం. ప్రతి సంక్షోభం ఏదో రకంగానో, చర్చలతోనో ముగుస్తుంది. ఈ విషయాన్ని కీవ్‌లోని మా శత్రువులు అర్థం చేసుకోవాలి. అదే వారికి మంచిదవుతుంది అని పరోక్షంగా ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు పేట్రియాట్ వ్యవస్థలను అమెరికా సమకూర్చడం, జెలెన్స్కీ పర్యటనపై పుతిన్ స్పందిస్తూ, మాతో తలపడుతున్న వారికి చెబుతున్నాను. అదో రక్షణాత్మక ఆయుధం. దానికి విరుగుడు ఉంటుంది. ఇది సంక్షోభాన్ని మొత్తానికి మరింత సాగదీస్తుంది అని పుతిన్ పేర్కొన్నారు. రష్యా ఆర్మీచీఫ్ వాలేరి గెరిస్మోవ్ మాట్లాడుతూ డొనెట్స్క్‌కు పూర్తిగా స్వేచ్ఛ కల్పించడంపై దృష్టిపెట్టామన్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్తు, రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఇక్కడ దెబ్బతింటున్నాయని అన్నారు. విదేశీ పర్యటనలో భాగంగా తొలిసారి అమెరికా వెళ్లిన జెలెన్స్కీకి అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. ఆయన అమెరికాకు వెళ్లడానికి కొన్ని గంటల ముందే దాదాపు 1.8 బిలియన్ డాలర్ల విలువైన సైనిక ఉత్పత్తులను ఉక్రెయిన్‌కు అందించేందుకు అగ్రరాజ్యం ముందుకొచ్చింది. అంతేకాకుండా క్షిపణి దాడులకు కూడా తట్టుకునేందుకు వీలుగా పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థలు అందిస్తామని స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని అమెరికా భరోసా ఇచ్చింది.

# జోడోయాత్రతో పార్టీకి మరింతపెరగనున్న ఓటుబ్యాంకు

## ఎఐసిసి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** భారత్ జోడోయాత్ర కొనసాగింపువల్ల ప్రజలనుంచి పార్టీకి విశేషంగా ఆదరణ లభిస్తోందని, వందరోజులు పూర్తిచేసుకున్న జోడోయాత్ర హర్యానా, ఉత్తరప్రదేశ్‌లను దాటుకుని ఢిల్లీ ఆపై జమ్ముకాశ్మీర్‌కు చేరి అక్కడ ముగుస్తుందని పార్టీ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జి జైరామ్‌రమేష్ వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్‌మాట్లాడుతూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వోటు బ్యాంకు మరింతగాపెరుగుతుందని, భారత్‌జోడోయాత్ర ప్రభావం సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి ఎంతోమేలుచేసునందని ఆయన చెప్పారు. ఇప్పటికే అధికారపార్టీ బిజెపి దేశ ప్రజల మనోగతాన్ని పసిగట్టిందని, పార్టీ జోడోయాత్రను నిలిపివేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తోందని వేణుగోపాల్ విమర్శించారు. కాగాప్రస్తుతం జోడోయాత్ర హర్యానాలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# ఇండిగో విమానం టిక్కెట్టు రూ.2 వేలకే! - ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించిన విమానయాన సంస్థ

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలపై తగ్గింపు ధరకే టికెట్లు అందిస్తామని ప్రకటించింది. నేటి నుంచి డిసెంబర్ 25 వరకు మూడు రోజుల పాటు ఈ సేల్ నిర్వహిస్తోంది. దేశీయ ప్రయాణానికి రూ.2,023, అంతర్జాతీయ ప్రయాణాలకు రూ.4999కే టికెట్ ధరను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. 2023 జనవరి 15 నుంచి ఏప్రిల్ 14 మధ్య ప్రయాణానికి ఈ టికెట్లు లభిస్తాయని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది. టికెట్లు అందుబాటులో ఉన్నంత వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని ఇండిగో వెల్లడించింది. ఈ



స్పెషల్ డిస్కౌంట్ ఇతర ఏ ఆఫర్‌తోనూ గానీ, ప్రమోషన్‌తో గానీ, స్కీమ్‌తో గానీ కలిపి వర్తించదని తెలిపింది. అలాగే, ఇండిగో గ్రూప్ బుకింగ్స్ కూడా వర్తించదని పేర్కొంది. హెచ్‌ఎస్‌బిసి కస్టమర్లు మాత్రం అదనంగా క్యాష్‌బ్యాక్ పొందవచ్చని చెప్పింది. విమానయాన రంగం మునుపటి కంటే పుంజుకుందని, దీన్ని సెలబ్రేట్ చేసుకోవడంలో భాగంగా ఈ ఆఫర్‌ను తీసుకొచ్చినట్లు ఇండిగో గ్లోబల్ సేల్స్ హెడ్ వినయ్ మల్హోత్రా తెలిపారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ ఎక్కువ మంది ప్రయాణాలకు ఆసక్తి చూపుతారని, హాలిడే సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ వింటర్ సేల్‌ను తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇండిగోకు మొత్తం 290 విమానాలు ఉండగా రోజుకు 1600 విమాన సర్వీసులను నడుపుతోంది. ఇందులో 76 దేశీయ, 26 అంతర్జాతీయ గమ్యస్థానాలు ఉన్నాయి.

# కర్ణాటక కంటే పటిష్టంగా మహారాష్ట్ర తీర్మానం

## సరిహద్దు వివాదంపై మహా మంత్రి దేశాయి

**నాగ్‌పూర్, డిసెంబరు 23:** కర్ణాటకతో నెలకొన్న సరిహద్దు వివాదంపై వచ్చేవారం ఒక తీర్మానం ఆమోదించనున్నట్లు మహారాష్ట్ర మంత్రి శంభురాజ్ దేశాయి పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానం కంటే పదిరెట్లు అధికశక్తివంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎక్సైజ్‌మంత్రిగా ఉన్న దేశాయి మాట్లాడుతూ ఈ తీర్మానాన్ని సోమవారం రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తుందని తెలిపారు. కర్ణాటక అసెంబ్లీ గత గురువారంరోజునే మహారాష్ట్రలో నెలకొన్న సరిహద్దు వివాదంపై ఏకగ్రీవంగాతీర్మానించింది. రాష్ట్ర భద్రత, సంక్షేమంపరంగా ఎలాంటి రాజీలేదని, ఒక్క



అంగుళం భూమిని కూడా పొరుగురాష్ట్రానికి వదిలే ప్రశ్నేలేదని వివరించారు. ఈతీర్మానాన్ని కర్ణాటక అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి బొమ్మై ప్రతిపాదించారు. మూజువాణి ఓటుతో తీర్మానించారు. దీనిపై నాగ్‌పూర్‌లోని శాసనసభ కాంప్లెక్స్‌లో మంత్రి దేశాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్ర తీర్మానాన్ని ఈ వివాదంపై రూపొందించిందని, ఈ తీర్మానం కర్ణాటక తీర్మానంకంటే పదిరెట్లు శక్తివంతంగా ఉంటుందని సోమవారం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడంజరుగుతుందన్నారు. రెండురాష్ట్రాలముఖ్యమంత్రులు హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో చర్చలుజరిపినప్పటికీ కర్ణాటక ముఖ్యమంత్రి ఉల్లంఘించారని, సమావేశంలో నిర్ణయాలను కర్ణాటక సిఎం గౌరవించడంలేదని దుయ్యబట్టారు. మహారాష్ట్రసిఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌లు మాట్లాడుతూ ఈ వివాదం చర్చలద్వారానే పరిష్కరించుకోవాలని ఆకాక్షిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక సరిహద్దు సమన్వయకమిటీ సభ్యుడు కూడా అయిన దేశాయి ఈ తీర్మానాన్ని మహారాష్ట్రవైపునుంచి ఆమోదించి కేంద్రానికి పంపించనున్నట్లు తెలిపారు. భాషాప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగిన 1957నుంచి ఈ సరిహద్దు వివాదంకొనసాగుతోంది. మహారాష్ట్ర కర్ణాటకలోని బెలగావి తమదేనని వాదిస్తోంది. పాత బాంబేప్రెసిడెన్సీ పరిధిలోకి వస్తుందని, మరాఠి మాట్లాడే జనాభా అక్కడెక్కువని వాదిస్తోంది. సుమారు 800మందికిపైగా మరాఠి మాట్లాడే గ్రామాలు ప్రస్తుతం కర్ణాటకలో ఉన్నాయని మహారాష్ట్ర కొత్తవాదన లేవదీసింది.



# ఢిల్లీ మేయర్ ఆప్ అభ్యర్థిగా షెల్లీ ఒబెరాయ్!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా తమ మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థులను ఆప్ ప్రకటించింది. మేయర్‌గా షెల్లీ ఒబెరాయ్, డిప్యూటీ మేయర్‌గా మొహమ్మద్ ఇక్బాల్ పేర్లను పేర్కొంది. కౌన్సిలర్‌గా షెల్లీ ఒబెరాయ్ తొలిసారి గెలుపొందారు. అంతకుముందు ఆమె ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఢిల్లీ మేయర్‌గా మహిళకు అవకాశం ఇస్తామని ఇంతకు ముందే ఆప్ ప్రక టించింది. చెప్పిన విధంగానే షెల్లీని ఆ పదవికి ఎంపిక చేసింది. ఇక డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఇక్బాల్ విషయానికి వస్తే ఆప్ నేత, ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన షోయబ్ ఇక్బాల్ కుమారుడు ఆయన. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన 17 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందాడు. ఈ ఎన్నికల్లో మొత్తం 250 స్థానాలకు గాను ఆప్ 134 స్థానాలను కైవసం చేసుకోగా బిజెపి 104 స్థానాల్లో గెలుపొందింది.

# 66.06కోట్లకుపెరిగిన కరోనా కేసులు 66.81 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో అయితే వైరస్‌పరిస్థితి మరింత కలవరం కలిగిస్తోంది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 66.06 కోట్లకు కరోనా కేసులుపెరిగి 66.81 లక్షలమంది చనిపోయారు. మరో 38,494 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.21 కోట్లకుపైగా కరోనా కేసులుపెరిగి వారిలో 19.76 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 23.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.05 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.76 లక్షలమంది చనిపోయారు. మరో 9388 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.08 లక్షలమంది చనిపోయారు. మరో 10,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.07 కోట్లకుపైగా బాధితులు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.64 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.40 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.32 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 2,58,321 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,999 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.35 కోట్లకుపైగా కరోనా బాధితులునమోదుకాగా వారిలో 23,171 మందిచనిపోయారు. 1.32 కోట్లకుపైగా కరోనా నుంచి రవకిరీకాగా మరో 3,24,192 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 157, ముగ్గురు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,678

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 157 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,678కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,608 మంది కోలుకోగా 3380మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,690కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో వైరస్ కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.



# తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా సానియా మీర్జా!

**లక్నో, డిసెంబరు 23:** గగన విహారాలు చేయడమే కాదు వైమానిక పోరాటాలకు సిద్ధమేనని వనితలు నిరూపించుకొంటున్నారు. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌కు చెందిన సానియామీర్జా తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా చరిత్ర సృష్టించనున్నారు. సానియాది మీర్జాపూర్‌లోని ఓ కుగ్రామం. తండ్రి టివి మెకానిక్. చిన్నతనం నుంచి ఆమెకు ఫైటర్ పైలట్ కావాలని కల. తొలి మహిళా ఫైటర్ పైలట్ అవని చతుర్వేది ఆమెకు ఆదర్శం. అప్పటికే మనదేశంలో ఎంతో మంది వనితలు యుద్ధ విమానాలతో ఆకాశంలో అవలీలగా విన్యాసాలు చేస్తున్నారు. వీటన్నింటిని చూసిన సానియా తన లక్ష్యాన్ని చేరుకునేందుకు జిల్లాలోని ఓ డిఫెన్స్ అకాడమీలో చేరారు. అక్కడ శిక్షణ తీసుకున్న తర్వాత ఎన్డీఎ పరీక్షలకు హాజరై 149వ ర్యాంక్‌తో ఉత్తీర్ణత సాధించారు. అలా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ పైలట్ కానున్న సానియా మీర్జా దేశంలోని తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా చరిత్రకెక్కనున్నారు.

# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




# రోడ్లు వేస్తేనే ..... ఓట్లు వేస్తాం....

## భట్నవిల్లిలో శ్రీకాంత్ ఎదుట తేల్చి చెప్పిన మహిళలు....



అమలాపురం రూరల్ , డిసెంబర్ 23 , (ప్రభాతవార్త): ఓట్లేసి గెలిపించాం... అప్పటి నుండి ఇప్పటివరకు పట్టించుకోలేదు...ఈసారి తమ ప్రాంతంలో రోడ్లు వేస్తేనే...ఓట్లు వేస్తాం అంటూ భట్నవిల్లి హైటెక్ కాలనీ మహిళలు ఖరాకండీగా తేల్చి చెప్పేశారు. దాంతో గడప గడపకు మన ప్రభుత్వం ప్రచారానికి వెళ్ళిన మంత్రి తనయుడు పినిపే శ్రీకాంత్ సమాధానం ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయ్యింది. అందులో రెండు సంవత్సరాలు కోవిడ్ మహమ్మారితో ఇబ్బందులు పడిన విషయం మీకు తెలుసు. ఇప్పుడు మీ ముందుకు వచ్చాము. మీ ప్రాంతంలో రోడ్లు, మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం అంటూ బదులించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరిట అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామంలో 2వ రోజు ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యటించారు. మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి హైటెక్ కాలనీలో ఇంటింటికి వెళ్ళి పథకాల తీరును వివరిస్తూ... సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంతలో ఆ ప్రాంతానికి చెందిన వాసంశెట్టి దుర్గ తన మనస్సులోని ఆవేదనను వెల్లగక్కింది. గతంలో ఓట్లు కోసం వచ్చారు, గెలుపొందిన తర్వాత ఇప్పటివరకు రాలేదు. ఇప్పుడు మరలా వచ్చారంటూ నిలదీసే విధంగా మాట్లాడారు. దాంతో డాక్టర్ శ్రీకాంత్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయ్యింది. అందులో రెండు సంవత్సరాలు కోవిడ్ వచ్చేసింది అంటూ చెప్పుకొచ్చారు. ఇప్పుడు మీ ముందుకు వచ్చాం. మీ ప్రాంతంలో రోడ్లు, మంచినీటి ట్యాంకుల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. విద్యుత్ సదుపాయం కూడా కల్పిస్తాం. ఈ నిర్మాణాలను రెండు నెలల్లో పూర్తి చేస్తామంటూ శ్రీకాంత్ హామీ ఇచ్చారు. ఇంతలో ఆ ప్రక్కనే ఉన్న భట్నవిల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఇళ్ల సత్య గోపాలకృష్ణ కల్పించుకున్నారు. రెండు నెలలు కాదు... నాలుగు నెలల్లో పూర్తి చేస్తామంటూ మరో పైమెట్టెక్కి భరోసా ఇచ్చారు. ఆ తర్వాత మరో ఇంటికి వెళ్ళారు. తమ ఇంటి రుణాన్ని హోల్డ్ లో పెట్టారంటూ నేదునూరి వెంకటలక్ష్మి ఆవేదన వెల్లబుచ్చింది. ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తామంటూ శ్రీకాంత్ హామీ ఇచ్చారు. అక్కడి నుండి మరో ఇంటికి వెళ్ళారు. తన కుమార్తెకు ఇంటి స్థలం లేదు. ఇల్లు లేదు. ఈ అధికారులు ఏమి చేస్తున్నారు. మీ దృష్టికి తీసుకురావాలి కదా అంటూ కన్నె పాముల నాగేశ్వరరావు, మల్లవరపు కొండయ్య, కన్నె పాముల సత్యనారాయణలు శ్రీకాంత్ ముందు వాపోయారు. దాంతో ఆయన స్పందించారు. విడతల వారీగా ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇస్తాం అంటూ భరోసా ఇచ్చారు. మంచినీరు కూడా సక్రమంగా రావట్లేదంటూ శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు. ఇలా ప్రతి సమస్యకు శ్రీకాంత్ హామీ ఇస్తూ ప్రజల్లో తనదైన ముద్రవేసుకుంటూ ముందుకు సాగారు. మరోవైపు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కూడా గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా వారి సమస్యలను కూడా తెలుసుకున్నారు. ఆ గ్రామంలో మంచానికి పరిమితమైన ఒక వికలాంగ బాలికను చూసి మంత్రి విశ్వరూప్ చలించారు. బాలిక వివరాలు తనకు పంపిస్తే సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఇలా కొందరు ఇళ్ల స్థలాలు, మరికొందరు పింఛన్లు తోపాటు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, గోదావరి సెంట్రల్ డెల్టా బోర్డ్ చైర్మన్ కుడిపూడి వెంకటేశ్వర, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి చంద్రశేఖర్, వైకాపా రూరల్ అధ్యక్షులు బొంతు గోవిందు శెట్టి, సర్పంచ్ తిరికోటి సుజాత, చెల్లిబోయిన శ్రీనివాసరావు, జంగా బాబురావు, ఒంటెద్దు వెంకన్నాయుడు, ఉంగ్రుడు బాబ్జి, నక్కా సంపత్ కుమార్, ఈతకోట శ్రావణ్, ఉంగ్రుడు వెంకటేశ్వరరావు , ఎంపిటిసి రేవు శ్రీనివాసరావు, బొక్కా ఆదినారాయణ, దూనబోయిన రవికుమార్, అడపా బాబులు, తిరికోటి సతీష్, తాహశీల్దార్ పరమట శ్రీ పల్లవి, ఎంపీడీవో కె విజయ ప్రసాద్, ఏఈ ప్రసాద్ రాజు, ఏపీఎం రమణ, కార్యదర్శి కట్టా సత్యబాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

### -ఆరు జిల్లాలలోని 457 కేసుల్లో 66 వేల కేజీల గంజాయి దహనం


### -ఏలూరు రేంజ్ డీఐజీ బాలరాజు



కిర్లంపూడి (గండేపల్లి) డిసెంబర్ 23 (ప్రభాతవార్త): మాదకద్రవ్యాలులేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, మాదకద్రవ్యాలు వినియోగం రవాణా అరికట్టే విధంగా ముందుకు సాగుతామని అందుకు సమాజంలోని ప్రజలు అన్ని రకాల డిపార్ట్మెంట్లు సహకరించాలని ఏలూరు డిఐజి బాలరాజు కోరారు.కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ పరిధిలోని కిర్లంపూడి మండలం జగపతినగరం వద్ద శుక్రవారం ఏలూరు రేంజ్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గత రెండేళ్ల నుంచి నమోదైన కేసులలో పట్టుబడ్డ గంజాయిని రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో రేంజ్ పరిధిలోని ఎస్పీలు, ఆయా సర్కిల్ పరిధిలోని స్టేషన్ల డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొని రేంజ్ పరిధిలోని 457 కేసులలో లభ్యమైన 66,540 కేజీల గంజాయి తగలబెట్టినట్లు తెలిపారు. అయితే వీటి విలువ 11 కోట్ల 63 లక్షల 52 వేల రూపాయలు ఉంటుందన్నారు. 2020 -21 సంవత్సరంలో గంజాయి 379 వాహనాలు పట్టుకోగా 35 వేల కేజీలు పట్టుకోవడం జరిగిందన్నారు. 2021-22 సంవత్సరంలో 20వేల కేజీలు పట్టుకోగా 43శాతం గంజాయి రవాణా తగ్గుముఖం పట్టిందన్నారు. గతంలో కంటే 17 శాతం వాహనాల సీజ్ కూడా తగ్గుముఖం పట్టిందన్నారు. గంజాయి వ్యాపారం చేసే రాష్ట్రాలలో తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్ర వాసులు ఎక్కువగా ఉన్నారన్నారు. ఇప్పటివరకు గంజాయి పట్టివేతలు దొరికిన వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఇప్పటినుంచి వారి ఆస్తులు కూడా జప్తు చేసే చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. అంతేకాకుండా గంజాయి సాగు చేసే మండలాల్లో 23 మండలా లు మల్కాజ్ గిరి జిల్లాలో ఉండగా మన రేంజి పరిధిలోని మూడు మండలాల్లో ఏడు వేల ఎకరాల్లో సాగవుతున్నట్టు ఆయన తెలిపారు. సంబంధిత సాగును ధ్వంసం చేసి ట్రైబల్ రైతులకు గంజాయి పండించడం వల్ల వచ్చే ప్రమాదాలు అదే విస్తీర్ణంలో ఉద్యానవన తదితర పంటలు సాగు చేసుకోవడానికి ప్రభుత్వం వైపు నుంచి అని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి గంజాయి సాగు మండలాల్లో ఎస్టీ పెద్దలు ఎన్జీవో సహకారాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సాటిలైట్ చిత్రాల ద్వారా రేంజ్ పరిధిలోని ఎక్కడైనా సాగు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడమే కాక విస్తీర్ణాన్ని స్వాధీనం చేసుకోవడానికి సన్నద్ధం చేస్తున్నట్టు డిఐజి తెలిపారు. వచ్చే 2023 కొత్త సంవత్సరంలో గంజాయి అలవాట్లు పడకుండా యువతను సంబంధిత తల్లిదండ్రులను, కాలేజీ యాజమాన్యాలలో అవేర్నెస్ తీసుకొచ్చి గంజాయి సేవించకుండా తగ్గుముఖం చేయడానికి ప్రయత్నాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్పీ రవీంద్రనాథ్ బాబు, కోనసీమ ఎస్పి రాహుల్ దేవ్ శర్మ, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి, కృష్ణా జిల్లాల ఎస్పీ జాఘువా,రవి ప్రకాష్ ఆధ్వర్యంలో గంజాయి దహనం చేశారు.



## ఉచిత గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఆర్థిక సహాయం మంజూరు: ఎమ్మెల్యే గొల్లపల్లి



యానాం డిసెంబర్23,ప్రభాత వార్త:యానాం నియోజకవర్గం యానం ఆది ద్రావిడవెల్ఫేర్ అండ్ షెడ్యూల్ ట్రైబ్స్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఉచిత గృహ నిర్మాణం పథకం కు అప్లై చేసుకున్న 36 మందికి, 5.లక్షల రూపాయలు చొప్పున మంజూరు అయినదని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ వెల్లడించారు. ఈ హౌసింగ్ పథకం రాష్ట్ర ప్రభుత్వం వాట రూ. 3,50,000/- మరియు కేంద్ర కేంద్ర ప్రభుత్వం వాట రూ. 1,50,000/- షేర్లతో కలిపి మొత్తం రూ.5,00,00/- ఇస్తారని తెలిపారు. అయితే పుదుచ్చేరి ప్రభుత్వం షేర్ ను ఒక్కొక్క గృహ నిర్మాణానికి మూడు లక్షల 50 వేల రూపాయలు శాంక్షన్ అయినదని తెలిపారు.మరియు ఒక్కొక్క గృహ నిర్మాణానికి కేంద్రం షేర్ గా 1,50,000/- విడుదల చేయలేదని, సెంట్రల్ షేర్ విడుదల చేసిన వెంటనే 36 మందికి ఉచిత గృహ నిర్మాణానికి మొదటి విడత రుణాలు మంజూరు చేయబడతాయని తెలిపారు. ఈ మేరకు పుదుచ్చేరి ఆది ద్రావిడ వెల్ఫేర్ డైరెక్టర్ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు.

## జనసేన పార్టీ రైతు దినోత్సవ వేడుకలు.



అమలాపురం, డిసెంబర్23,ప్రభాతవార్త : జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరంచుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు అమలాపురం నియోజకవర్గంలో రైతులతో మమేకమై ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా నాయకులు డి యం ఆర్ శేఖర్ విచ్చేసారు.తొలుత రైతులతో సమీక్షలు నిర్వహించి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఉప్పలగుప్తం మండలం వాడపర్రు గ్రామంలో వరి చేలను సందర్శించి ఈ ప్రభుత్వం రైతుల పట్ల వహిస్తున్న నిర్లక్ష్యంపై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. తదుపరి రైతులతో ధాన్యం కల్లాల వద్ద మమేకమైనారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలనలో రైతులు తమ గోడును జనసేన నాయకులకు విన్నవించుకున్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు సైతం అనేక ఆంక్షలు పెట్టి సమయానికి ధాన్యాన్ని అమ్ముకొలేని పరిస్థితి తీసుకు వచ్చిందని, దీని వల్ల తదుపరి పంటకు పెట్టుబడులు లేక అప్పులు పాలు కావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, నాయకులు కంచిపల్లి అబ్బులు, ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వర రావు,ఉంగ్రుం భగవాన్ దాన్, లింగోలు పండు,ఆకుల సూర్య నారాయణమూర్తి, పోలిశెట్టి బాబులు, ఆర్.డి.యస్.ప్రసాద్, నాగ మానస, బట్టు పండు, తిక్కా శేషుబాబు, వాకపల్లి వేంకటేశ్వర రావు, కొల్లా విప్లవం, చాట్ల మంగతాయారు, కడియం సందీప్, డి యస్ యన్ కుమార్, నల్లా వేంకటేశ్వర రావు, సత్తి చిన్న, పిల్లా రవి, వీర మహిళలు కరాటపు వాణి, వానపల్లి దేవి, బొరుసు సూర్యకుమారి, కంకిపాటి గోపి, పోలిశెట్టి మహేష్, పప్పుల నానాజీ, యాళ్ళ బిందాస్ మరియు జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీల సమస్యల పరిష్కారం కి తక్షణ చర్యలు....

### మంత్రి విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు



అమలాపురం,డిసెంబరు 23,ప్రభాతవార్త: మేజర్ మీడియం మైనర్ డ్రైన్లు సముద్రంలో కలిసే చోట పూడిక తీత పనుల కు,డ్రైన్ గట్ల బలోపేతం చేసే పనులకు ప్రతిపాదనలు రూపొందించి ఆమోదం పొందుతూ మార్చి 31నాటికి ఆయా పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా లు డ్రైనేజీ విభాగ ఇంజనీర్లను ఆదేశించారు.శుక్రవారం మంత్రి విశ్వరూప్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి వసంతరాయుడితో కలిసి ద్విచక్ర వాహనాలపై వారు పర్యటిస్తూ మండల పరిధిలోని కూనవరం- గచ్చకాయ లపోర వరకు ఉన్న మేజర్ మురుగు నీటి కాలువల స్థితిగతులను సముద్రంలో కలిసే చోట పరిశీలించారు. పూడికతీత మురికి కాలువ గట్లు పటిష్టతకు ప్రతిపాదన రూపొందించి సమర్పించాలని పూడికతీతకు డ్రెడ్జింగ్ విధానం ద్వారా పూడికతీత కొరకు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం రంగరాజు కోడ్ మీడియం డ్రైన్ 6.2 కిలోమీటర్లు మేర పూడికను సముద్రంలో కలిసే చోట కాలువలు మురుగు కాలువ గట్ల స్థితిగతులనుపరిశీలించారు . అనంతరం కూనవరం- ఉప్పలగుప్తం మైనరు డ్రెయిన్ సందర్శించి ఉప్పునీరు పొలాల్లోకి రాకుండా రెగ్యులేటర్లు ఏర్పాటు చేసి నియంత్రించాలని రైతుల కోరిక మేరకు మురికి కాలువ పూడికతీత, గట్లు పటిష్టతకు పూడికతీత పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవి ధంగా ఉత్తర పికిలేరు-దక్షిణ పికి లేరు డ్రైన్ కూనవరం వద్ద సముద్రంలో కలిసే చోట మురుగు కాలువలు, గట్ల స్థితిగతులను వారు పరిశీలించారు. స్థానికంగా కూడా ఉప్పునీరు పంట పొలాల్లోకి రాకుండా ప్రతిపాదనలు సిద్ధించే యాలని డ్రైనేజీ ఇంజనీర్లు ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్టమైన చర్యలు గైకొని రైతాంగానికి అండగా నిలవాలని వారు ఇంజనీర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ కార్యనిర్వాహక ఇంజనీర్ కే సుబ్బయ్య , సెంట్రల్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ డివి రామగోపాల్ , ఇరిగేషన్ డిఇ బి శ్రీనివాసరావు, డ్రైనేజీ డీఈ ఎంవివి కిషోర్, సహాయ ఇంజనీర్ కే సునీత,తాసిల్దార్ వెంకటేశ్వరి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్య తేజ స్కూల్లో క్రిస్మస్ సందడి



అమలాపురం రూరల్ , డిసెంబర్ 23, (ప్రభాతవార్త) : అమలాపురం రూరల్ మండలం సాకుర్రు గ్రామంలోని దివ్య తేజ విద్యానికేతన్ లో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు వేషధారణలు, బైబిల్ పఠనం, క్రీస్తు బోధనలు, క్రీస్తు పాటలు, నృత్యాలతో విద్యార్థినీ విద్యార్థులు క్రిస్మస్ సందడి చేశారు. ఒకరికి తగ్గట్టుగా మరొకరు అన్నట్లు నృత్య ప్రదర్శనలు చేసి ఎంతగానో ఆకట్టుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ ముమ్మిడి ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు రెవ ఎర్నెస్టు తాతపూడి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బైబిల్ పఠనం ద్వారా ఏసుక్రీస్తు యొక్క సందేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శారా కమల, ప్రిన్సిపాల్ సూర్య భాస్కర రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో శంకవరం చిన్నారికి స్థానం - చిన్ని వయసులోనే కన్షిక ప్రావీణ్యం



శంఖవరం, డిసెంబర్ 23 ప్రభాతవార్త : పిల్లలకు విధ్యార్థి దశలో శిక్షణకు ఉపాధ్యయుడే కీలకంగా ఉంటారు. కాని పాఠశాలకు చేరని చిన్నారి వెలగ కన్షికకు ఇంటి దగ్గర తల్లే గురువుగా మారి ఆసామాన్య ప్రతిభావంతురాలుగా తీర్చి దిద్దడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్లో కన్షిక స్థానం సంపాదించింది. వివరాలలోకి వెళ్తే.... మండల కేంద్రం శంఖవరం గ్రామానికి చెందిన వెలగ లక్ష్మణరావు, అనంత రామలక్ష్మి దంపతుల కుమార్తె కన్షిక. 3 సంవత్సరాల 9నెలల వయస్సు గల కన్షిక తండ్రి లక్ష్మణరావు ఉపాధ్యాయుడు కాగా, తల్లి గృహిణి. ఇంటి వద్ద తల్లి మాట్లాడే మాటలను పలుకుతూ ఉండడంతో కన్షిక ఆసక్తిని గమనించిన తల్లి అనంత రామలక్ష్మి కుమార్తెకు శ్లోకాలు నేర్పాలనే ఆలోచన కలిగింది. దీనితో కన్షిక 15 శ్లోకాలు, 9 తెలుగు పద్యాలు, 10 ఇంగ్లీషు రైమ్స్, 2 భజన గీతాలు, 30 జాతీయ ప్రశ్నలు, జవాబులు, 10 మంచి అలవాట్లు (తెలుగు, ఇంగ్లీషు భాషలలో), 20 మానవ శరీర భాగాలు, వాతావరణం పేర్లు, నెలలు, 10 జంతువుల పిల్లల పేర్లు (తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషలలో) చెబుతుంది. ఇంకనూ 35 రకాల పండ్లను, 30 రకాల కూరగాయలను, 15 వాహనాలను, 22 జంతువులను గుర్తిస్తుంది. వీటితోపాటు మంచి నటన ప్రతిభతో కూడిన పదాలను పలుకుతూ నటించడం అలవాటు చేసుకుంది. ఇటీవల ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు చిన్న పిల్లలకు ఆన్లైన్ ద్వారా 40 వ్యతిరేక పదాలపై పోటీ నిర్వహించగా, అందులో అతి చిన్న వయస్సురాలైన కన్షిక 40 వ్యతిరేక పదాలను కేవలం 25 సెకన్లలో సమాధానమిచ్చి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో పేరు నమోదు చేసుకుంది. కన్షిక ప్రతిభకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ప్రశంసా పత్రంతోపాటు మెడల్ను అందించారు. కన్షిక సాధించిన ఘనతతో ఆ చిన్నారిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం : ఎమ్మెల్యే చిట్టిబాబు



అయినవిల్లి, డిసెంబర్ 23 ( ప్రభాత వార్త ) : ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి ముఖ్యమంత్రి జగన్ శ్రీకారం చుట్టారని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తెలిపారు.మండలంలో ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ఉన్న ట్యాబ్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్పంచ్ కుడుపూడి శాంతవతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ 8వ తరగతిలోకి అడుగు పెట్టే ప్రతీ విద్యార్థికి ట్యాబ్ అందిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారని తెలిపారు. ప్రతీ ట్యాబ్ లో బైజూస్ కంటెంట్ ఉంటుందని తెలిపారు. ఇంగ్లీష్ , తెలుగు సహా 8 భాషల్లో పాఠాలు వినవచ్చన్నారు. 8, 9వ తరగతి గదుల్లో చెప్పే పాఠాలు ముందుగానే లోడ్ చేసి ఉంటాయన్నారు. దాంతో, నెట్ తో అవసరం లేకుండా ట్యాబ్ లో కంటెంట్ ను చూడవచ్చని వెల్లడించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు చెప్పే పాఠాలు మరింత సులువుగా అర్థమయ్యేలా ట్యాబ్ లు ఉపయోగపడుతాయని చెప్పారు. మండలంలోని 14పాఠశాలలకు చెందిన 6725 మంది విద్యార్థులకు ఒకొక్క ట్యాబ్ రూ.14500 విలువ చేసే ట్యాబ్ లను అందించామని తెలిపారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు , ఎంపిటిసిలు యడ్ల పండు , బయ్యా చిన్నబాబు , సర్పంచులు కాశి వీర వెంకట సత్యనారాయణ , వారి జయ సావిత్రి లక్ష్మీనరసింహారామ్ , కుసుమ లిల్లీ మంగేష్కర్ సునీల్ కుమార్ , జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్, గుత్తుల నాగబాబు, కుడుపూడి విద్యాసాగర్, ఎంఇఓ జెవి కనకదుర్గ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మానవాళి పండుగ క్రిస్మస్ వేడుకలు..కలెక్టర్ హిమాన్షు.



అమలాపురం, డిసెంబర్ 23,ప్రభాతవార్త : నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రజలందరికీ ముందస్తుగాక్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ దైవజ నులు అందరికీ మేలు చేకూరాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆకాం క్షించారు. శుక్రవారం స్థానిక అంబే ద్కర్ భవన్ నందు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పరంగా ఫ్రీ క్రిస్టమస్ సందర్భంగా హై టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హై టీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చే సి మాట్లాడుతూ నేడు శుభ దినమ ని ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు విచ్చేసిన దైవజనులందరికి తెలిపారు. ఇది ఒక ప్రాంతానికి చెందిన పండుగ కాదని సర్వ మానవాళి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగని పేర్కొన్నారు. ముందుగా క్రిస్మస్ కేక్ ని కట్ చేసి పంచారు.ఈ క్రిస్మస్ వేడుకలు సర్వ మానవాళికి సంపూ ర్ణమైన మేలు చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే మానవాళి కోరుకున్న కోరికలు నెరవేర్చాలని అభిలాషించారు. పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ నూతనంగా జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ప్రభుత్వపరంగా నిర్వహి స్తున్న పండగ కార్యక్రమం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గానికి కోటి రూపాయలు చర్చిలు ఇతరత్రా అవసరాల నిమిత్తం కేటాయిం చిందన్నారు. అదేవిధంగా పాస్టర్లకు రూ.5, 000ల గౌరవ వేతనంగా అందించడం జరుగుతుందన్నారు.తొలుతగా పాస్టర్లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఏ జైపాల్ క్రిస్టియన్ మత పెద్దలు, దైవజనులు తదితరులు పాల్గొన్నారు

# కక్షతోనే కేసులు... టీడీపీ



అమలాపురం, డిసెంబర్23,ప్రభాతవార్త : రాజకీయంగా ఎదుర్కోలేకే తమపై కక్షగట్టి కుట్రపూరితంగా పిడిఎఫ్ బియ్యం దొంగ వ్యాపారం చేస్తున్నట్లు కేసులు పెట్టించారని ఉప్పలగుప్తం ఎంపీపీ భర్త ,వైసీపీ నేత దంగేటి రాంబాబు పై టిడిపి సీనియర్ నాయకుడు ఉప్పలగుప్తం మాజీ జెడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ ఆరోపించారు. అమలాపురం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన అమలాపురం రూరల్ మండలం కామనగరువు వద్ద పిడిఎఫ్ బియ్యాన్ని ఆటోలో పట్టుకున్నట్లు పత్రికలలో చూశానని మీడియా ద్వారా తనకు తెలిసిందన్నారు. అయితే ఇప్పుడు తమ గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న విలసవిల్లిలో ఆ కేసును పట్టుకున్నట్లు చూపి తనపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తన భార్య నాగరత్నకుమారి ఎంపీటీసీగా ఉండి ఉప్పలగుప్తం మండలంలో అధికార వైసిపి నేత రాంబాబు సాగిస్తున్న అక్రమాలను, అవినీతిని అడ్డుకుంటూ సమావేశాల్లో ప్రశ్నిస్తున్నందున తమపై ఈ కుట్ర పన్నారని ఆయన తెలిపారు. గతంలో కూడా వారి అక్రమాలను ప్రివిలైజేషన్ కమిటీ ద్రుష్టి కి కూడా తీసుకెళ్ళామని తెలిపారు.రాజకీయం తన జీవనాధారం కాదని గౌరవంగా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుక్కుని వ్యాపారం సాగిస్తుంటానని ఇప్పుడు తనను అవినీతి పరుడుగా చూపించాలనే కుతంత్రం పన్నుతున్నారని దేశంశెట్టి ఆరోపించారు. ఇప్పటికైనా దేశంశెట్టి పేరును కేసుల నుంచి ఉపసంహరించాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇందులో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, పార్లమెంటు జిల్లా పార్టీ కార్యదర్శి అల్లాడి స్వామి నాయుడు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, నల్లా స్వామి,పట్టణ పార్టీ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, రాష్ట్ర పార్టీ నాయకులు కర్రి రామస్వామి, మాకిరెడ్డి పూర్ణిమ, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్ రావు, లంకే భీమరాజు, నడింపల్లి సుమన్ వర్మ, బొర్రా చిట్టిబాబు,వలవల శివరావు,వంటెద్దు బాబు, మంచెం బాబి, భాస్కర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఆకాశాన్నంటిన ధరలతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తం



జగ్గంపేట డిసెంబర్ 23 ప్రభాతవార్త : ఆకాశాన్నంటిన ధరలతో ప్రజల జీవితాలు అస్తవ్యంగా ఉందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట లో ఐదో రోజు పాదయాత్ర మన్యం వారి పాలెం మాజీ సర్పంచ్ పోట్రు కృష్ణ ఇంటి వద్ద నుండి ప్రారంభమై కృష్ణాపురం గోవిందపురం మల్లి సాల గ్రామాల లో అశేష జనవాహిని మహిళల మంగళహారతులతో సాగింది. ఈ పాదయాత్ర నురాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ధరలు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయని అభివృద్ధి చూస్తే పాతాళంలో ఉందని పెరిగిన ధరలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేస్తూ పంచాయతీల్లో ఉన్న డబ్బు లను సైతం కాజేసిన ఘనుడు జగన్ రెడ్డిని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే దాడులు కేసులు పెట్టి ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్న ఈ రౌడీ రాజ్యం నశించి పోవాలని విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పాదయాత్రలో ఆయన ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, మారిశెట్టి భద్రం, పోతుల మోహన రావు, చదరం చంటి బాబు, మంగ రౌతు రామకృష్ణ ,జీను మణి బాబు, అడబాల వెంకటేశ్వరరావు, , నకీరెడ్డి సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ.... సంక్రాంతి వస్తుంది...



కడియం, డిసెంబర్ 23 ప్రభాతవార్త : రైతు పండుగ సంక్రాంతి వస్తున్న.... రైతుల కళ్ళల్లో కాంతి లేకుండా చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై మండిపడ్డారు జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్ . శుక్రవారం రైతు దినోత్సవం పురస్కరించుకుని జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కడియం మండలంలో జనసైనికులు వీర మహిళలు, రైతులతో కలిసి దుర్గేష్ ఆందోళన నిర్వహించారు. స్థానిక దేవిచౌక్ సెంటర్ నుండి తాహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పవన్ రావాలి పాలన మారాలి, రైతులకు అన్యాయం చేస్తున్న సీఎం జగన్ డౌన్ డౌన్ అంటూ.. రైతులకు న్యాయం చేయాలి అంటూ.. నినాదాలు చేస్తూ తాహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ధాన్యం విక్రయించిన 21 రోజుల్లోనే సొమ్ము చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం 40 రోజులు దాటిన రైతుల ఖాతాలలో సొమ్ములు జమ చేయలేదని, రైతు సౌభాగ్యమే రాష్ట్ర సౌభాగ్యంగా జనసేన పార్టీ భావిస్తుందని, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాల ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున అందజేసిన ఘనత జనసేన పార్టీకే దక్కుతుందన్నారు. రైతుల పక్షాన అండగా నిలబడిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ముద్రగడ జమ్మి, మాజీ సర్పంచ్ గట్టి నరసయ్య,రత్నం అయ్యప్ప, పాతంశెట్టి రాంజీ, వైస్ ఎంపీపీ పంతం గణపతి, కలిదిండి విశాలాక్షి గోవింద్,మార్గాని ఏడుకొండలు, చప్పా చిన్నారావు, ఆదిమూలం సాయిబాబా, కామిశెట్టి వెంకటేష్,యడ్ల మహేష్,పరిమి మణికంఠ, పుల్లా రామన్న, జంగా వినోద్,కంఠం శెట్టి సుబ్రమణ్యం,పార్టీ జిల్లా కార్యదర్శి బోడపాటి రాజేశ్వరి, విత్తనాల సాయికుమార్, పుల్లా శ్రీను, రైతులు చిరుకూరి వెంకటేశ్వరరావు, దొడ్డ రామకృష్ణ, తోట మురళి,చిరుకూరి లక్ష్మణరావు,తదితరులు ఉన్నారు

# విద్యకు ప్రభుత్వం పెద్దపీఠ ఎమ్మెల్యే పొన్నాడ



ముమ్మిడివరం, డిశంబర్ 23, (ప్రభాత వార్త) : విద్యకు వైకాపా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రవేశపెట్టిన బైజూస్ ట్యాబ్స్ పంపిణీ ఎంతో గొప్ప పథకమన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ ముమ్మిడివరం జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తుందన్నారు. విద్య ద్వారానే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోలా గంగాభవానీ, నగర పంచాయితీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, జడ్పిటిసి కుడుపూడి శంకరరావు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, గ్రామ కమిటీ కన్వీనర్లు, ఎంపిటిసిలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, దేవస్థాన చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టీలు కంచాలు పంపిణీ



మామిడికుదురు. డిసెంబర్23 ప్రభాతవార్త : మామిడికుదురు మండల నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 50 మంది విద్యార్థులకు,రాజోలు మండలం శివకోటి గ్రామానికి చెందిన ఎన్నారై పితాని నాగరాజు శుక్రవారం స్టీలు కంచాలను పంపిణీ చేశారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. విజయకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ భగవంతుడు తనకు ఇచ్చిన సంపాదనలో పేదలకు, విద్యార్థులకు ఎంతో కొంత సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో పలు కార్యక్రమాలు చేస్తున్నానని, దీనిలో భాగంగానే ఈరోజు విద్యార్థులకు కంచాలు అందించానన్నారు. ఈకార్యక్రమంలో చిట్టూరి చంద్రశేఖర్, బొంతు మధుకుమార్, జాఫర్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తా మాజీ మంత్రివర్యులు తోట నరసింహం వెల్లడి



జగ్గంపేట డిసెంబర్ 23ప్రభాతవార్త వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తానని మాజీ మంత్రివర్యులు తోట నరసింహం తెలిపారు. ఆయన స్వగృహంలో విడుదల చేసిన వీడియోలో ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు రైతులకు యువతకు మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ వారి అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని నా రాజకీయ చరిత్రలో చూడలేదని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత నాయకులకు,కార్యకర్తలకు ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మనమందరం చేదోడు వాదోడుగా ఉంటూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఇటీవల కాలంలో తాను అనారోగ్యానికి గురయ్యానని దానికి సంబంధించి శాస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగిందన్నారు. ఈ శాస్త్ర చికిత్స ద్వారా తాను పూర్తిగా కోరుకున్నానని తోట నరసింహం వెల్లడించారు. నామీద ఎవరికైతే ప్రేమ అభిమానాలు ఉన్నాయో వారు ఎంతో అభిమానంతో దేవాలయాల్లో పూజలు ప్రార్థనలు నా ఆరోగ్యం నిమిత్తం చేయించి వారి అభిమానాన్ని చాటుకున్నారన్నారు తాను పూర్తి సంపూర్ణ ఆరోగ్యవంతునిగా కోలుకోవడం జరిగిందన్నారు. నాపై గిట్టని వారు జగ్గంపేట నియోజకవర్గం నుండి కొందరు వ్యక్తులు టీవీ ఛానల్ కు సమాచారం ఇచ్చారన్నారు. ఈ సమాచారం ఎవరిచ్చారో టీవీ ఛానల్ నా వ్యక్తిగత వ్యక్తులు వారి పేర్లు చెప్పడం జరిగిందన్నారు. త్వరలోనే వారి పేర్లను బయటపెడతానని నరసింహం తెలిపారు. నేను వస్తే వారి మనుగడ కష్టమవుతుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు క్రిస్మస్ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తోట నరసింహం తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి

మామిడికుదురు. డిసెంబర్23 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాసర్లపూడి గ్రామానికి చెందిన కందేళ్ళ నరసింహమూర్తి(71)శుక్రవారం మృతి చెందినట్లు నగరం ఎస్సై షేక్ జానీబాషా తెలిపారు. పాసర్లపూడి కైకాలపేట వద్ద జాతీయ రహదారి 216 పై బుధవారం సాయంత్రం నడిచి వెళ్తున్న నరసింహమూర్తిని మోటారు సైకిల్ పై వెళ్తున్న గోగ్గన్నమఠం గ్రామానికి చెందిన ఏడిద సత్యనారాయణ వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడని ఎస్సై తెలిపారు. అతనిని వెంటనే అమలాపురం ప్రైవేటు ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ నరసింహమూర్తి మృతి చెందాడని,మృతుని కుమారుడు ఏడుకొండలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జానీబాషా తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో వ్యవసాయ కూలీ మృతి



ముమ్మిడివరం, డిశంబర్ 23, (ప్రభాత వార్త) : ముమ్మిడివరం మండలం కొమానపల్లిలో విద్యుత్ షాక్‌కు గురై వ్యవసాయ కూలీ మృతి చెందాడు. కొమానపల్లికి చెందిన పెద్దిరెడ్డి ఆదినారాయణ(50) శుక్రవారం ఒక రైతు పొలంలో కూలి పనికి వెళ్ళి పశువులకు నీళ్ళు పెట్టేందుకు మోటార్ స్విచ్ వేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. విద్యుత్ షాక్‌కు గురైన ఆదినారాయణను ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆదినారాయణకు భార్య వెంకటలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ కె.సురేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# క్వారీ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్



రౌతులపూడి, డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ): మండలంలోని ఎస్. పైడిపాలలో ఈనెల 7న అక్రమ క్వారీ బ్లాస్టింగ్ కు పోలోజు వరహాలు, దుర్గ భవాని దంపతులు మృతి చెందారు. దీంతో వారిద్దరు పిల్లలు అనాధలయ్యారని కుటుంబీకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కృత్తికా శుక్లా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మైనింగ్ శాఖ నుండి రెండు లక్షల ఇరవై వేల రూపాయల నగదు బాండును పిల్లల అమ్మమ్మ బాలోజు సత్యవతికి అందజేశారు. అంతే కాకుండా ప్రభుత్వం నుండి వ్యవసాయ భూమి, ఇల్లు మంజూరు చేస్తామన్నారు. పిల్లల విద్యకు సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులు కలెక్టర్కు అభినందనలు తెలిపారు.

## జనసేన పార్టీ రైతులకు అండగా పోరాడుతోంది

ముమ్మిడివరం, డిశంబర్ 23, (ప్రభాత వార్త) : జనసేన పార్టీ రైతులకు అండగా పోరాడుతోందని జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు, ముమ్మిడివరం ఇన్‌ఛార్జ్ పితాని బాలకృష్ణ భరోసా ఇచ్చారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ముమ్మిడివరం మండలం కర్రివానిరేవు గ్రామంలో శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పంట పొలాల మధ్యలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా బాలకృష్ణ హాజరై జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులను దుశ్శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. రైతు సమస్యలు అడిగి తెలుసుకుని రైతులకు ఎల్లప్పుడూ జనసేన పార్టీ తోడుగా ఉంటుందని తెలిపారు. జనసేన పార్టీ రైతు సమస్యలపై పోరాటం చేస్తోందన్నారు. జనసేన రైతుల పక్షపాతి అని, జనసేన అధినేత



పవన్ కళ్యాణ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని బాలకృష్ణ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## మొక్కలతిప్పలో రైతుదినోత్సవం

కాట్రేనికోన డిశెంబర్23ప్రభాతవార్త: ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం మొక్కల తిప్ప గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సలాది హరిబాబు గారి ఆధ్వర్యంలో పంట పొలాల మధ్యలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారలకమిటి సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాబాలకృష్ణ హాజరై జాతీయ రైతు దినోత్సవం సందర్భంగావారికి రైతులను దుస్సాలువతో ఘనంగా సత్కారించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేసి వారి సమస్యలు అడిగి తెలుసుకుని రైతులకు ఎల్లప్పుడూ జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజెసారు. మొక్కలతిప్ప గ్రామంలో సుమారు 1000 ఎకరాలు ఆయకట్టు ముంపుకు గురికాకుండా అవుట్ ఫాల్ స్లుఇజ్ వెంటనే బాగుచేయ్యాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు... అదేవిధంగా జనసేన పార్టీ రైతుల పక్షానా పోరాడే పార్టీ అని



జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి ఒక అవకాశం ఇవ్వాలని పితాని బాలకృష్ణ గారు రైతులకు విజ్ఞప్తి చేసారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోకా బాలప్రసాద్ మండల ఉపాధ్యక్షులు కాయలు బలరాం, సీనియర్ నాయకులు నూకల శ్రీరామ దుర్గ, సలాది హరిబాబు, గిడ్డి ఏడుకొండలు, గోదాసి పుండరీస్, దుడల స్వామి, గనిశెట్టి నరసింహమూర్తి, సవరపు సత్యం, గంటి చిరంజీవి,యళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పి వి వర్ధంతి

మలికిపురం,డిసెంబర్ 23,ప్రభాత వార్త: భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు 18 వర్ధంతి సందర్భంగా లక్కవరంలో శుక్రవారం పి వి చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు రుద్ర రాజు గోపాలకృష్ణరాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సరళీకృత ఆర్థిక సంస్కరణలకు, రాజనీతికి పి.వి. కృషి చేశారని అన్నారు. దేశ ఆర్థిక రంగాన్ని పటిష్టపరిచి,ప్రపంచ దేశాలలో భారత్ ను అగ్రగామిగా నిలిపిన ఘనత ఆయనకు దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెచ్చటి శివశంకర్, తోట సాయికుమార్, అడబాల వెంకట సుబ్బారావు, పెనుమత్స కృష్ణ గోపాల రాజు, ఆదుర్తి రామకృష్ణారావు, బోనం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం

సఖినేటిపల్లి,డిసెంబర్ 23,ప్రభాత వార్త: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో మండలంలోని శృంగవరప్పాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గుబ్బల కుమార్ ఫణి కుమార్ అధ్యక్షతన రైతు సమావేశం జరిగింది. ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకుండా, కొనుగోలు చేసిన ధాన్యానికి నగదు చెల్లించకుండా రైతులను నడ్డి విరుస్తుందని నాయకులు ఆరోపించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు సత్యప్రసాద్, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలు రైతులను సన్మానించి,సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుండుభోగుల పెద్దకాపు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాడి మోహన్ కుమార్, జిల్లా కార్యదర్శి గుండా బత్తుల తాతాజీ, సంయుక్త కార్యదర్శి గుబ్బల రవి కిరణ్,గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, గొల్లమందల పూర్ణ భాస్కరరావు, శ్రీనివాస్, మల్లిపూడి సత్తిబాబు ,జాలం శ్రీనివాసరాజు, మేడిచర్ల రాము, ఎంపీటీసీ జక్కంపూడి



శ్రీదేవి శ్రీనివాన్,అంజి,నాగు,తాడి లలిత, జిల్లెల్ల నరసింహారావు,కుసుమ నాని బందెల శరత్ రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు: ఎమ్మెల్యే రాపాక

సఖినేటిపల్లి,డిసెంబర్ 23,ప్రభాత వార్త: మండల పరిధిలోని మోరి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు అందించిన ట్యాబ్ లను ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తేసుకుని వచ్చిందని అన్నారు.సాంకేతికత సహకారంతో విద్యార్థులు మరింత ప్రతిభ కనబరుస్తారని అన్నారు.మండలంలో మొత్తం 708 టాబ్లలో 603 మంది విద్యార్థులకు,105 ఉపాధ్యాయులకు ఇవ్వనున్నట్లు ఏమ్ ఈ ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరా మల్లిఖార్జున రావు,జెడ్పీటీసీలు అన్నపూర్ణ,ప్రసన్న కుమారి,సర్పంచులు అలివేలు గంగా త్రివేణి,లక్ష్మి దుర్గ



మంగతాయారు, వైస్ ఎంపిపి చినరాజా,విద్యాశాఖధికారి నల్లి మనోహరం, ప్రధానోపాధ్యాయులు మద్దాలి వెంకటేశ్వరరావు,స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుక

గండేపల్లి డిసెంబర్ 23 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట లో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుక కు క్రిస్మస్ సందేశం బ్రదర్ జాకప్ అందజేశారు. స్థానిక సంఘ కాపరి ఎస్ జీవరత్నం జై భీమ్ యూత్ సభ్యులు కేక్ కటింగ్ చేశారు. అనంతరం క్యాండిల్ సర్వీస్ జరిగింది. స్థానిక సంఘ కాపరి ఎస్ జీవరత్నం తనయుడు ఇస్సా అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సండే స్కూల్ పిల్లలు డాన్స్ ప్రోగ్రాములు జరిగాయి. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ గౌరవ అధ్యక్షులు సేవా తాతబాబు, జోడా రవీంద్రనాథ్, జై భీమ్ యూత్ అధ్యక్షులు శీలం రాజేష్, లండా శివాజీ పండు, లండా జాన్ రత్నం ( సత్తిబాబు), శీలం వీర్రాజు, జోడా చైతన్యకుమార్ లు పాల్గొన్నారు.



## హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి గుట్కా ఖైనీ విక్రయాలకు అనుమతి ఇవ్వండి...

కాకినాడ రూరల్, డిసెంబర్ 23,(ప్రభాతవార్త) : హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు అనుసరించి రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తులు, ఖైని, గుట్కాలు విక్రయాలుకు కేసులు నమోదు చేయకుండా అనుమతి ఇవ్వాలని కాకినాడ పాన్ షాప్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు మాధవరపు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పొగాకు ఉత్పత్తులైన ఖైని, గుట్కాల నిషేధం పై గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అనుసరించి ఉన్నతాధికారులు కేసుల నమోదు చేయకుండా చూడాలనీ పాన్ షాప్ యాజమాన్య సంక్షేమ సంఘం కోరింది. ఈ మేరకు శుక్రవారం కాకినాడ నగరంలో ఒక హెూటల్ నందు పాన్ షాప్ యాజమాన్య సంక్షేమ సంఘ కాకినాడ నగర అధ్యక్షులు మాధవరపు శ్రీనివాసరావు, రాష్ట్ర సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు అరిగెల వెంకట కృష్ణారావు ల అధ్యక్షత పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరిగెల వెంకట కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాన్ షాపు లపై సుమారు 75 వేల కుటుంబాలు ఉపాధిని పొందుతున్నామనీ,ప్రభుత్వం వారు పొగాకు ఉత్పత్తులైన గుట్కా, ఖైని లాంటి తదితర ఉత్పత్తులపై నిషోదించారనీ, అయితే ఈ చర్యపై గౌవర హైకోర్టు వారు గత నెల 5 తేదిన మద్యంతర ఉత్తర్వులు ఇచ్చియున్నారనీ, తుది తీర్పు వచ్చే వరకు రిటల్ హెూల్ సేల్, వ్యాపారులపైనా, రవాణ, నిల్వ తదితర సందర్భాల్లో ఆయా వ్యక్తుల పై కేసులు నమోదు చేయవద్దని



సదరు స్టేలో స్పష్టం చేసారనీ, ఈ ఉత్తర్వులను అనుసరించి పోలీస్, ఫుడ్ కంట్రోలర్ తదితర అధికారులు దాడులు చేయవద్దని, కోరారు. కోర్టు వారు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కాపీలను పాత్రికేయుల ఎదుట ప్రదర్శించారు. గౌరవ పోలీస్ ఇతర అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాన్ షాపు జిల్లా సంక్షేమ సంఘం, గౌరవ అధ్యక్షులు మేళం వెంకటరమణ, మాజీ అధ్యక్షులు గోపిశెట్టి బూరయ్య, నంది కోళ్ల సత్తిరాజు,టౌన్ సంఘం ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి పరిమి వీరభద్రరావు, ట్రెజరర్ వనిమిశెట్టి సుబ్బారావు,జనరల్ సెక్రటరీ ఆకేటి వెంకటేశ్వర రావు, శిలరపు పర్సురామ్, పుసర్ల సత్యనారాయణ, బొంతు వెంకటరెడ్డి ,పలువురు పాన్ షాపు యజమానుల, హెూల్ సేల్ యజమానులు పాల్గొన్నారు.

## ఏలేరు జలాశయంలో 8.01 లక్షల చేప పిల్లలు నీటిలో విడుదల

ఏలేశ్వరం డిసెంబర్ 23 (ప్రభాతవార్త): మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 8.01 లక్షల మేలు జాతి చేప పిల్లలను నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య ఏలేరు జలాశయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ అభివృద్ధి అధికారి కే శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వినియోగించుకోవాలన్నారు. ప్రతి మత్స్యకారుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డు కలిగి ఉండాలన్నారు. శ్రీ వెంకటేశ్వర ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సిద్ధాంతపు రాజా గణేష్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి మత్స్యకారులు అక్రమంగా చెరువుల్లో వేటసాగించడానికి నిషేధించాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏలేరు జలాశయం కమిటీ చైర్ పర్సన్ టి శైలజ పార్వతి, జిల్లా



మత్స్యశాఖ అధికారి షేక్ లాల్ మహమ్మద్, నగర పంచాయతీ కమిషనర్ కే శ్రీనివాసరావు, మత్స్య శాఖ తనిఖీ అధికారులు ఉమామహేశ్వరరావు, గోపాలకృష్ణ సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## రావులపాలెం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు సతీష్.

రావులపాలెం, డిసెంబరు 23 (ప్రభాతవార్త) : ఫోటోగ్రాఫర్స్ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని రావులపాలెం ది ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు ముత్యాల సతీష్ అన్నారు. గురువారం రావులపాలెం మండలం దేవరపల్లి శివారు పెంకులపాటి గురువు వద్ద అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ముత్యాల సతీష్, ఉపాధ్యక్షుడిగా మట్టా పార్థసారథి, కార్యదర్శిగా స్టార్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా శ్రీను, కోశాధికారిగా చింతారావు, గౌరవ అధ్యక్షులుగా నల్లిమిల్లి రామారెడ్డి, గుబ్బల వెంకట రమణ, లాల్ బాబు, గౌరవ సలహాదారులుగా సత్యనారాయణ, మానే రాజు,లు



ప్రమాణ స్వీకారం చేసారు. గత రెండేళ్లుగా సేవలు అందించిన పాత కార్యవర్గ సభ్యులను, దుస్సాలువాలతో మెమెంటో లతో ఘనంగా సత్కరించారు.

## న్యాయవాదులు న్యాయాన్ని పరిరక్షించాలి -ముమ్మిడి రాజబాబు

కాకినాడ రూరల్,డిసెంబర్ 23,(ప్రభాతవార్త): న్యాయస్థానంలో న్యాయవాదులు న్యాయాన్ని పరిరక్షించాలని, అందుకు భిన్నంగా న్యాయవాదులు వ్యవహరిస్తున్నారని కాకినాడ రూరల్ మండలంగంగానపల్లి గ్రామానికి చెందినముమ్మిడి రాజబాబు ఆవేదన చెందారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమకు న్యాయం చేస్తారని,కొంతమంది న్యాయవాదులను ఆశ్రియిస్తే అవతలి వారికి అమ్ముడుపోయి తమ కక్షిదారులనే కొంతమంది న్యాయవాదులు మోసం చేస్తున్నారని, తమను కొంతమంది న్యాయవాదులు మోసం చేసారని,తమ భూమికి సంబంధించిన ఒక కేసు నిమిత్తం అద్దేపల్లి మురళీ అనే న్యాయవాదిని తమ న్యాయవాదిగా ఏర్పాటు చేసుకున్నామనీ,కానీ తమ కేసును ప్రత్యర్థి వర్గం వారికి అనుకూలంగా తమ న్యాయవాది అమ్ముడుపోయారనీ తీవ్రంగా విమర్శించారు. ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయం కోసం న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని అటువంటి న్యాయ స్థానాల్లో తమకు న్యాయం జరిగేలా చేసేందుకు న్యాయవాదులను ఆశ్రయిస్తున్నా సందర్భంలో కొందరు న్యాయవాదులు తమ సొంత ప్రయోజనాలను కు అనుగుణంగా ప్రత్యర్థుల న్యాయవాదులతో కుమ్మక్కై వడంతో బాధితులకు న్యాయ జరగటం లేదని ఆరోపించారు. అందుకు ఉదాహరణగా తనకు జరిగిన ఒక సంఘటన అని మీడియా కు



వెల్లడించారు. ఈ న్యాయవాది వ్యవహారం కాకినాడ బార్ అసోసియేషన్ దృష్టి కి తీసుకువెళతామనీ, తెలిపారు. కొందరు చేసే ఇటువంటి చర్యలు వల్ల బాధితులకు న్యాయం అందని ద్రాక్ష ల మారుతుందని ఆవేదన చెందారు. ఈ విషయం పై కోర్టు లో అప్పీల్ చేసి తనకు న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం చేస్తానని తెలిపారు.

## లింగ వివక్షతపై ముగింపు అంటూ మహిళలు ర్యాలీ

రాజవొమ్మంగి, డిసెంబర్ 23, ప్రభాత వార్త : ప్రభుత్వం నెలరోజులు పాటు లింగ వివక్షత పై ముగింపు అంటూ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆఖరు రోజు శుక్రవారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో వెలుగు హెచ్ డి..సి సి నిర్మల ఆధ్వర్యంలోమహిళలు భారీ ర్యాలీని, మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీసీ నిర్మల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, అన్ని రంగాల్లో ప్రాధాన్యతను ఇస్తుస్తుందని మహిళల రక్షణకు అనేక చట్టాలను అమల్లోనికి తీసుకొని రావడం జరిగిందని సీసీ నిర్మల అన్నారు. ఆడపిల్ల అని చిన్నచూపు చూడరాదని, సృష్టికి మూలం స్త్రీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు సూర్యన్నారాయణ, గౌరమ్మ, నిర్మల,. ఫార్మామిత్ర పాతగొలుసుల రమేష్ బాబు,వి.ఓ. ఎ లు, చక్కిరాల పద్మసుందరి, దబ్బకోట చిన్నతల్లి, అడపా లావణ్య, శివ పార్వతి, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు




Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# రైతన్నలకు అండగా జనసేన పార్టీ




పి గన్నవరం డిసెంబర్ 23( ప్రభాతవార్త) మండలం రైతులకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని జనసేన పార్టీ జిల్లా ఉ పాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్ అన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పి. గన్నవరం మండలంలోని ఊడిమూడి గ్రామంలో నిర్వహించిన రైతుల దినోత్సవ వేడుకలలో వారు పాల్గొని స్థానిక రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్యకు పాల్పడిన రైతులకు అండగా నేనున్నానంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు. వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీ అధికారంలోకి వస్తే రైతాంగానికే పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులను జనసేన పార్టీ నాయకులు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సమాఖ్య అధ్యక్షుడు ఆధిమూలం సూర్యనారాయణ, జనసేన ప్రజా ప్రతినిధులు యల్లమెల్లి కృష్ణ వేణి చిట్టిబాబు, పప్పుల సాయి బాబు, అడబాల తాత కాపు, షేక్ దొర బాబు, కొమ్ముల జంగమయ్యా, జనసేన నాయకులు సాధనాల జేడి, జేఎస్ఆర్, దొమ్మేటి సాయికృష్ణ, యడ్ల ఏసు, యన్నాబత్తుల తాటికాయల శ్రీనివాస రావు, తెగడ వెంకటేశ్వర రావు, కొమ్ముల శ్రీనివాస్, గనిశెట్టి శ్రీనివాస్, అడ్డగళ్ళ సిరి జ్యోతి, ఏసు కుమారి, పాలూరి ఫణి, ఆదిమూలం వెంకన్న, యర్రప్రగడ గోపి, సుంకర నందు, తదితరులు పాల్గొన్నారు

# అన్ని వర్గాల వారికి వైకాపా పాలనలో అన్యాయం




పి గన్నవరం డిసెంబర్ 23( ప్రభాతవార్త)వైకాపా ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి ఆరోపించారు. ఈ మేరకు పి. గన్నవరంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు గ్రామస్థాయి నుండి మరింత కృషిచేసి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిలు నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వానికి ప్రజల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. సామాన్య ప్రజలకు వైకాపా ప్రభుత్వం బతుకు భారంగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంపీపీ అంబటి భూ లక్ష్మి, వైస్ ఎంపీపీ నెలపూడి దామోదర్, సర్పంచ్ బోండాడ నాగమణి, ఎంపిటిసి పులపర్తి చిన వెంకట లక్ష్మి, మోకా ఆనంద సాగర్, సంసాని పెద్ది రాజు, మట్టపర్తి రామ కృష్ణ, చిలువూరి సతీశ్ రాజు, పెచెట్టి విజయ లక్ష్మి, పెచెట్టి ఈశ్వర్, చోల్లంగి సత్తి బాబు, తొలేటి సత్తిబాబు, పెచెట్టి పెద్ద, సుధా బాబ్జీ, శేరు శ్రీను, మద్దాల పెద కాపు, పులపర్తి రవి కుమార్, మందపాటి కిరణ్ కుమార్, తదితరుల పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన పరిపాలన అధికారి మునిస్వామి



యానం డిసెంబర్ 23 ప్రభాతవార్త యానం నియోజకవర్గం యానంలోని రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించిన పరిపాలన అధికారి మునిస్వామి. రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పుదుచ్చేరి నుండి వచ్చిన ఓటు నమోదు అధికారి ఎడ్యుకేషన్ డైరెక్టర్ రుద్ర గౌడ పాల్గొన్నారు. రాజకీయ పార్టీల నాయకుల నుండి సూచనలు సలహాలు ఏమైనా ఇబ్బంది ఉంటే తెలపాలని ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులను కోరారు. ఈ సమావేశంలో బీఎస్పీ పార్టీ ప్రెసిడెంట్ ధూళిపూడి మధు, బిజెపి యానం మండల శాఖ భారతీయ జనతా పార్టీ ఎలక్షన్ ఇన్చార్జి కే రామదాసు, అన్నడీఎంకే కార్యదర్శి మంచాల సత్య సాయికుమార్, డీఎంకే పార్టీ ప్రెసిడెంట్ బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

# మడేరు ఆనకట్ల కుడి కాలువ గండ్లను అధికారులు పరిశీలన.



రాజవొమ్మంగి,డిసెంబర్ 23, ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి మడేరు ఆనకట్ల కుడి కాలువ గండ్లు వల్ల పూర్తిస్థాయిలో సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు జిల్లా జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై ఇరిగేషన్ జె.ఇ హరి, మారేడుమిల్లి జె.ఇ సాయి చంద్ర సంయుక్తంగా సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, తోలాటి దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు రైతులతో కలిసి కాలువ ప్రారంభం నుంచి చూశారు. కాలువ ప్రారంభం నుండి ఒక కిలోమీటరు పొడవు మూడు మీటర్లు వెడల్పు మధ్యలో పూడికతీత, కుంజం అప్పలస్వామి పోలం, ఆకుల వారి పొలం, పుట్టా వారి పొలం ప్రాంతాల వద్ద పనులను గుర్తించామని ఎ.ఇ హరి అన్నారు. ఐటీడీఏ పిఓ సూరజ్ గనోరే కు వివరాలను అందిస్తామని హరి అన్నారు.

# అరాచక ప్రభుత్వానికి గణపాఠం చెప్పాలి.!

## హరీష్ మాధూర్ బాలయోగి



అల్లవరం, డిసెంబర్ 23, (ప్రభాతవార్త): రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ సామాన్య ప్రజలను అనేక ఇబ్బందులు గురిచేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని టీడీపీ అమలాపురం పార్లమెంటరీ నియోజకవ్గ ఇంచార్జి గంటి హరీష్ మాధుర్ బాలయోగి పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అల్లవరం మండలం ఓడలరేవులో శుక్రవారం ఇంటింటా తిరిగి వైసీపీ ఫ్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. ఓడలరేవు గ్రామంలో హరీష్ మాధూర్ బాలయోగితోపాటు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి అయితాబత్తుల ఆనందరావు, అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు తదితర పార్టీ నాయకులు హాజరై ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ఈసందర్భంగా హరీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతోన్న పాలన వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంకు రుణాలకోసం ఎవ్వరైనా ఇన్‌కంట్యాక్స్ రిటర్న్ దాఖలు చేస్తే వారింట్లో వృద్ధులకు, దివ్యాంగులకు పింఛను వెంటనే తొలగిస్తున్నారన్నారు. ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్న వైసీపీ పాలన అంతంకావాలన్నారు. మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ వైసీపీ నాయకుల అరాచకాలు నానాటికీ మితిమీరిపోతున్నాయని, ఓడలరేవు గ్రామంలో కొందరు వైసీపీ నాయకులు ఓఎన్జీసీలో అనేక పైరవీలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని, ప్రతీ పనిలోనూ కమిషన్లు వసూళ్లు చేస్తూ దోచుకుంటున్నారన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాలు ప్రస్తుత పరిపాలనలో ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రం బాగుపడాలంటే కేవలం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఓడలరేవు గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చిన్ని చిన్న కారణాలు చూపి పెన్షన్ తీసేశారని దివ్యాంగుల్కైన ఇద్దరు టీడీపీ నాయకులకు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొల్లు విష్ణుమూర్తి, నాయకులు చిల్లా జగదీశ్వరి, వేగిరాజు వెంకటరాజు, వడ్డి సుభాషిణి, చింతా శ్రీనివాస్, దాట్ల గోపీరాజు, యాళ్ల కాసుబాబు, నాతి లెనిన్‌బాబు, కలిగితి సత్యనారాయణ, తాడి ధర్మేంద్ర, పరమట శ్యామ్‌కుమార్, పోతుల సుభాష్‌చంద్రబోస్, కొపనాతి తాతాజీ, ముత్యాల బాబి, కె. వెంకటరామకృ తదితరులు పాల్గన్నారు.

# బత్తులఆధ్వర్యంలోఅంగరంగవైభవంగారైతుదినోత్సవంవేడుకలు






కోరుకొండ డిసెంబర్ 23 (ప్రభాతవార్త) అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా నేడే సంక్రాంతి అన్న చందంగా బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలోజనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు వేడుకలునిర్వహించారు. తొలుతగా నా సేన కోసం నా వంతు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, వీర మహిళలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలు ప్రారంభించారు. రైతులు, ఎడ్లబండ్లు, మినీ ట్రాక్టర్లు, వివిధరకాలవేషధారణలతో ర్యాలీగా గ్రామప్రదర్శనల నిర్వహించారు. కళా ప్రాంగణంలో నృత్యాలతో రైతులను ముగ్దులను చేశారు. రైతులకు సాల్వాలు కప్పి ఘనంగాసన్మానించి మెమొంటోలు, అందించారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ దంపతులు మాట్లాడుతూ రైతు బాంధవుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మృతిచెందినకౌలురైతుకుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున తన సొంత డబ్బులు వెచ్చించి ఇచ్చి కుటుంబాలను ఆదుకుంటున్నారని, ఆయన చేస్తున్న ఆర్థిక సహాయం, రైతాంగానికి రాబోవు రోజుల్లో జనసేన ప్రభుత్వం ఇచ్చే అధిక ప్రాధాన్యత గురించి, సామాన్య రైతులకు రానున్న రోజుల్లో అర్థమౌతుందన్నారు.రైతు దినోత్సవన్నిపురస్కరించుకొనిపలు సాంస్కృతిక కార్యక్రమాలు, రైతుల పండించే అన్ని రకాల పంటలు, పళ్ళు, కాయగూరలు, ధాన్యాలు, పళ్ళు, కాయలు, పువ్వులు, మొక్కలు, అరటి, చెరుకు, వరి కంకులు,వరి కోసే యంత్రాలు, ఎడ్ల బళ్ళు, రైతుల ఉపయోగించే ఎరువులు పురుగుమందులు లను ప్రదర్శననిర్వహించారు.వచ్చిన వారందరికీ భోజన వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో మూడు మండలాల్లో ఉన్న గ్రామాల రైతులు, పెద్దలు మహిళలు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# మాదిగల అభివృద్ధి కోసం రాజకీయ పార్టీలపై పోరాటం.



అమలాపురం రూరల్ , డిసెంబర్ 23, (ప్రభాతవార్త ) : మాదిగ, మాదిగ ఉపకులాల అభివృద్ధి కోసం రాజకీయ పార్టీలపై పోరాట చేసేందుకు సిద్ధంగా ఉండాలంటూ మాదిగల పొలిటికల్ జేఏసీ చైర్మన్ బొమ్మి ఇజ్రాయిల్ పిలుపునిచ్చారు. అమలాపురం రూరల్ మండలం రోళ్ళ పాలెం ఎంపీటీసీ స్వగృహం వద్ద శుక్రవారం జరిగిన జేఏసీ సమావేశానికి చైర్మన్ బొమ్మి ఇజ్రాయిల్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం జరగాలంటే మాదిగ, మాదిగ ఉపకులాలు రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు. అందుకోసం రాజకీయ పార్టీలపై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇజ్రాయిల్ స్పష్టం చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎమ్మెల్యే నుండి ఎంపిటిసి స్థాయి వరకు మాదిగ, మాదిగ ఉపకలాలకు వచ్చే ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చాట్ల విద్యాసాగర్, బడుగు శ్రీను, దిగుమర్తి సత్యనారాయణ, చుట్టుగుళ్ళ సత్యనారాయణ, సవరపు కన్నబాబు, జొన్నాడ విజయ్, తొత్తరమూడి వెంకటేశ్వరరావు, పెదపూడి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబవుతున్న క్రీస్తు ప్రార్ధనా మందిరాలు..



అంబాజీపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త :ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25న నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవ ప్రార్ధన మందిరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా చర్చిలకు రంగులు వేసి, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. అంబాజీపేట,ఇరుసుమండ, పుల్లేటికుర్రు, గంగలకుర్రు, మొసలపల్లి,ఇసుకపూడి,చిరతపూడి, నందంపూడి, తొండవరం, వాకలగరువు, తదితర గ్రామాల్లో ఉన్న ప్రార్ధనా మందిరాలు నూతన హంగులు దిద్దుకు%శీ%టున్నాయి. ఇరుసమండ లోని సెయింట్ జోసెఫ్ చర్చిను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. క్రైస్తవ సోదరుల గృహాల వద్ద రంగురంగుల స్టార్ గుర్తులు, క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసుకున్నారు. గత 15 రోజులుగా మండలంలోని వివిధ గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకుంటున్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత లభ్యం చైర్మన్ గాబు గంగాధర్



శంకవరం డిసెంబర్ 23 ప్రభాతవార్త : ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ పేర్కొన్నారు శంకవరం మండలంలోని కత్తిపూడి సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ వేణు మాధవ ఆలయంలో ధనుర్మాసం పరిష్కరించుకుని నగర సంకీర్తన మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది దీనిలో భాగంగా శుక్రవారం నగర సంకీర్తన బృందం సీతయ్యమ్మ పేట గ్రామంలో వేంచేసి ఉన్న కనకదుర్గాలయాన్ని దర్శించుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ కి మార్గశిర మాసంలో వచ్చే ధనుర్మాసం అంటే ఎంతో ప్రీతికరమని సూర్యుడు ధనుస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే నెల రోజులు ముందు కాలాన్ని ధనుర్మాసంగా పరిగణిస్తామని ఈ ధనుర్మాసం దేవతల పూజకు శ్రీకృష్ణుడికి ప్రీతికరమైన మాసమని పలువురు దేవతలు ఈ మాసంలో పూజించి తమ కోరికలు నెరవేర్చుకున్నారని పేర్కొన్నారు వేణుమాధవ్ స్వామి ఆలయ చైర్మన్ కాలింగ్ నూకరాజు మాట్లాడుతూ మోక్షం చూపేది మార్గశిర ధనుర్మాసమని ఈ మాసం సత్వగుణ కాలమని భగవంతుడిని ఈ కాలంలో ఆరాధిస్తే ఎన్నో రెట్ల పుణ్యఫలం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో కాలింగ్ పేర్రాజు జీలకర్ర లక్ష్మణరావు కంద గోవిందు జిలకర త్రిమూర్తులు జీలకర్ర చక్ర కామేశ్వరరావు కరణం వీరబాబు గాబు ఎంకన్న తాతీలు అధిక సంఖ్యలో పిల్లలు మహిళలు పాల్గొన్నారు

# రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు పవన్ కళ్యాణ్



అల్లవరం, డిసెంబర్ 23, (ప్రభాతవార్త) : వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు కష్టాలను, వారి బాధలను తెలుసుకున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డిఎంఆర్ శేఖర్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరంచుకుని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు అల్లవరం మండలం డి. రావులపాలెంలో రైతులతో మమేకమై ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డియంఆర్ శేఖర్ హాజరయ్యారు. తొలుత అల్లవరం మండలం డి.రావులపాలెం గ్రామంలో రైతులతో సమీక్షలు నిర్వహించి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది, అనంతరం ఉప్పలగుప్తం మండలం వాడపర్రు గ్రామంలో వరి చేలను సందర్శించి, ఈ ప్రభుత్వం రైతుల పట్ల వహిస్తున్న నిర్లక్ష్యంపై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో రైతులు తమ గోడును జనసేన నాయకులకు విన్నవించుకున్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు సైతం అనేక ఆంక్షలు పెట్టి సమయానికి ధాన్యాన్ని అమ్ముకొలేని పరిస్థితి తీసుకు వచ్చిందని, దీని వల్ల తదుపరి పంటకు పెట్టుబడులు లేక అప్పులు పాలు కావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు పవన్ కళ్యాణ్ గారు ఇస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం ఆయా కుటుంబాల్లో ఎంతో భరోసా కల్పిస్తుందని ఈ సంధర్భంగా ఆయనకు రైతులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, కంచిపల్లి అబ్బులు, ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వర రావు, ఉండ్రు భగవాన్ దాస్, మండల నాయకులు లింగోలు పండు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, పోలిశెట్టి బాబులు, ఆర్.డి.యస్.ప్రసాద్, నాగ మానస, జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

# యానంలో క్రిస్మస్ కు చర్చిల ముస్తాబు



యానాం డిసెంబరు 23,ప్రభాత వార్త:యానాం నియోజకవర్గం యానాంలోని చర్చిలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబయ్యాయి. చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇప్పటికీ పలువురు పురాతన రోమన్ కేథలిక్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు. ఈ చర్చికి యానం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు కుల మతాలకు అతీతంగా వచ్చి ప్రార్ధనలు చేసి కొవ్వొత్తులను వెలిగిస్తారు.

# ఆట

## రెండోటెస్టు తొలి ఇన్నింగ్స్..

# 314 పరుగులకే భారత్ ఆలౌట్!



**ఢాకా:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 314 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్‌నష్టపోకుండా 19 పరుగులతో రెండోరోజు ఆటనుప్రారంబించిన టీమిండియాను బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ దెబ్బతీసాడు. వరుస ఓవర్లలో కెఎల్‌రాహుల్‌పది, శుభమన్‌గిల్ 20లను ఎల్బీగా పెవిలియన్ పంపించాడు. దీనితో భారత్ 38 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. ఈదశలో ఛతేశ్వర్‌పుజారా 55 బంతుల్లో 24, కోహ్లీ 73 బంతుల్లో 24,టీమిండియాను ఆదుకునే యత్నంచేసారు. కానీ పుజారాను తైజుల్ ఔట్‌చేయడంతో టీమిండియా లంచ్‌సమయానికి మూడువికెట్లనష్టానికి 86 పరుగులేచేసింది. ఓర్పుతో ఆడిన విరాట్‌కోహ్లీని టస్కిన్ అహ్మద్ ఔట్‌చేయడంతోభారత్ 94 పరుగులకే నాలుగువికెట్లునష్టపోయింది. ఈదశలో రిషబ్‌పంత్ 105 బంతుల్లో 93 పరుగులుచేసాడు. శ్రేయస్ అయ్యర్ 105 బంతుల్లో 87 పరుగులుచేసి టీమిండియాను ఆదుకున్నారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 159 పరుగులుజోడించారు. దూకుడుగా ఆడినపంత్ సెంచరీచేస్తాడనుకున్నారు. కానీ మెహదీ హసన్‌బౌలింగ్‌లో 93 పరుగులవద్ద ఔట్ అయి పతకం చేజార్చుకున్నాడు. శ్రేయస్ అయ్యర్‌సైతం 87 పరుగులకే వెనుదిరిగాడు.

చివరిలో అశ్విన్ 12, ఉమేష్‌యాదవ్14, ఉనద్కత్ 14 పర్వాలేదనిపించడంతో భారత్ 314 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లా స్పిన్నర్లు తైజుల్ ఇస్లామ్, షకీల్ అల్‌హసన్‌లకు తలోనాలుగు వికెట్లు దక్కాయి. చివరిసెషన్‌లో ఆరుఓవర్లు బ్యాటింగ్‌చేసిన బంగ్లా వికెట్‌నష్టపోకుండా ఏడు పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు కీలకమైన 87 పరుగుల ఆధిక్యం లభించింది. ఢాకా టెస్టు తొలిరోజు బంగ్లాదేశ్ 227 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. మోమినుల్ 84 పరుగులతో బంగ్లాతరపున టాప్ స్కోరర్‌గానిలిచాడు. బారత బౌలర్లలో ఉమేష్‌యాదవ్, అశ్విన్‌లకు తలో నాలుగు వికెట్లు లభించగా 12 ఏళ్ల తర్వాతటెస్టుల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన జయదేవ్ ఉనద్కత్ రెండు వికెట్లు తీసాడు.



# వేలంలో శామ్‌కర్రన్‌కు రికార్డుధర

## రూ.18.50 కోట్లకు పంజాబ్‌కింగ్స్ సొంతం

**కోచ్చి:** ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్‌కర్రన్ ఐపిఎల్ వేలంలో రికార్డు సాధించాడు. ఐపిఎల్‌లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా నిలిచాడు. హోరాహోరీగాసాగిన వేలంలో పంజాబ్‌కింగ్స్ ఆతడిని రూ.18.50 కోట్లు వెచ్చించి సొంతంచేసుకుంది. ఐపిఎల్ చరిత్రలో ఈపాటి భారీ ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా కర్రన్ రికార్డుబ్రేక్‌చేసాడు. తాజాగా ఇంగ్లండ్ ఆటగాడు ఆ రికార్డునుబ్రేక్‌చేసాడు. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన కర్రన్‌ను దక్కించుకోడానికి ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. చివరివరకూ చెన్నై సూపర్‌కింగ్స్, పంజాబ్‌కింగ్స్ ఆతడికోసం ధరను పెంచుకుంటూపోయాయి. చివరిలో లక్నో సూపర్‌జెయింట్స్ బరిలోకి దిగినప్పటికీ రూ.32.2కోట్ల పర్స్ ఉన్న పంజాబ్‌కింగ్స్ భారీ ధరకు దక్కించుకుంది. గతంలో చెన్నై జట్టుతరపున సామ్ కర్రన్ ఆడటంతో ఆతడిని తిరిగి దక్కించుకోడంకోసం సిఎస్కే చివరివరకూ ప్రయత్నించింది. కానీ ఫ్రాంచైజీవద్ద 20.45 కోట్ల పర్స్‌మాత్రమే ఉండటంతో వెనక్కితగ్గింది. టి20 ప్రపంచకప్‌లో శామ్‌కర్రన్ అదరగొట్టేప్రదర్శనచేసాడు. ఆరుమ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీయడంతోపాటు ఫైనల్‌లో పాకిస్థాన్‌పై కేవలం 12 పరుగులుఇచ్చి మూడు వికెట్లు తీసాడు. ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా ఎంపికయ్యాడు. పొదుపుగా బౌలింగ్‌తోపాటు లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు విలువైన పరుగులుచేసాడు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్‌కూడా ఐపిఎల్ వేలంలో భారీ ధర పలికాడు. రూ.2 కోట్ల బేస్‌ధరతో వేలంలోకి వచ్చిన ఆతడు రూ.17 కోట్లకు అమ్ముడుపోయాడు. గ్రీన్‌కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగాపోటీపడ్డాయి. చివరకు రూ.17.50 కోట్లకు ముంబై ఇండియన్స్ కొనుగోలుచేసింది. బెన్‌స్టోక్స్‌ను చెన్నై సూపర్‌కింగ్స్ రూ.16.25 కోట్లకు కొనుగోలుచేసింది.

## ముగ్గురు ఆల్‌రౌండర్లకు

# రూ.52.25కోట్లు

## ఐపిఎల్ వేలంలో ఆల్‌రౌండర్లదే హవా



**కోచ్చి:** ఐపిఎల్ 2023 వేలంలో ఆల్‌రౌండ ర్లకు కాసులు కురిసాయి. రెండో సెట్‌లో ఆల్‌రౌండర్లు వేలానికిరాగా వారిని దక్కిం చుకోడంకోసం ఫ్రాంచైజీలె పోటీపడ్డాయి. దీనితో ఐపిఎల్ వేలంలో రికార్డులుబ్రేకన అయ్యాయి. తమవద్ద పర్స్ తక్కువగా ఉన్నా కామెరాన్‌గ్రీన్, బెన్‌స్టోక్స్‌లను సాధించేందుకు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ వెనుకంజవేయలేదు. ఇంగ్లండ్‌కప్ గెలుపులో కీలకంగా ఉన్న శామ్‌కర్రన్ 18.5 కోట్లతో పంజాబ్‌కింగ్స్ కు వెళ్లాడు. ఆకాసేపటికే ఆసీస్‌బ్యాటర్ కామెరాన్ గ్రీన్‌ను 17.5 కోట్లకు ముంబై ఇండియన్స్ కొనుగోలుచేసింది. టి20 ప్రపంచకప్‌కుముందు భారత్‌తో ఆసీస్‌మూడు టి420ల సిరీస్‌లో ఓపెనర్‌గా దిగిన ఈ ఆల్‌రౌండర్ మెరుపు అర్ధసెంచరీలతో సత్తాచాటాడు. ఐపిఎల్‌చరిత్రలో అత్యధిక ధరపలికిన రెండోక్రికెటర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్‌కూడా గరిష్టధర పలికాడు. స్టోక్స్‌ను చెన్నైసూపర్‌కింగ్స్ 16.25 కోట్లకు దక్కించుకుంది. ఒక ఆటగాడికోసం సిఎస్కే ఇంతధర వెచ్చిడం ఇదే తొలిసారి. ఐపిఎల్ చరిత్రలో అత్యధిక ధరపలికిన మూడో ఆటగాడిగా స్టోక్స్‌నిలిచాడు. మినీ వేలంలో మగ్గురు ఆల్‌రౌండర్లుకలిసి రూ.52.25 కోట్ల భారీ ధరకు అమ్ముడుపోయారు. కరీబియన్ ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్‌ను రాజస్థాథన్ రాయల్స్ రూ.5.75 కోట్లకు కొనుగోలుచేసింద.ఇ పాకిస్థాన్‌లో జన్మించిన జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్‌రజాను రూ.50 లక్షల బేస్‌ధరకే పంజాబ్‌కింగ్స్ కొనుగోలుచేసింది.

## సెలక్టర్ పోస్టులకు

# సచిన్, సెహ్వాగ్, ధోనీ

### ఆకతాయిల ఈమెయిల్స్‌తో విస్తుపోయిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** బిసిసిఐ పురుషులసీనియర్‌జట్టు సెలక్టర్లపదవికోసం ఇటీవలే అనేకమంది దరఖాస్తుచేసారు. ఆదరఖాస్తులుపరిశీలించిన కొన్ని సివిలనుచూసి అధికారులు విస్తుపోయారు. మాజీదిగ్గజాలు సచిన్ టెండూల్కర్, వీరేంద్రసెహ్వాగ్‌లతోపాటు టీమిండియా మాజీ సారథి మహేంద్రసింగ్‌దోనీ పేర్లతో దరఖాస్తులు కనిపించాయి. అయితే ఇవన్నీ కొందరు ఆకతాయిలు నకిలీ ఇమెయిల్ ఐడిలతో పంపించినట్లు తేలడంతో బిసిసిఐ విస్తుపోయింది. ఐదుగురుసభ్యుల ప్యానెల్‌కోసం బిసిసిఐకి 600కిపైగా ఈమెయిల్ దరఖాస్తులు వచ్చాయి. వాటిలో కొన్ని దరఖాస్తులను సచిన్, సెహ్వాగ్, ధోనీ పేర్లతో ఉన్న స్పామ్ ఐటిలతో పంపించారు. అంతేకాకుండా పాకిస్తాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్‌హక్‌పేరుతోకూడా దరఖాస్తులు వచ్చాయి. బిసిసిఐ సమయం వృధాచేసేందుకు కొందరు ఆకతాయిలు ఇలాచేసారని బిసిసిఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే ఐదుపోస్టులకోసం పదిమందిని షార్ట్‌లిస్ట్‌చేసినట్లు తేలింది. టి20 ప్రపంచకప్ సమరం నుంచి టీమిండియా సెమీస్‌నుంచే నిష్క్రమించిన తర్వాతచేతన్‌శర్మ నాయకత్వంలోని సెక్షన్‌కమిటీని బిసిసిఐ తొలగించింది. అయితే కొత్త సెలక్టర్లను నియమించేవరకూ ప్రస్తుత ప్యానెల్ విధులుకొనసాగిస్తుంది. కొత్తప్యానెల్‌కోసం మాజీ లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్నర్ మనిందర్‌సింగ్; మాజీ ఓపెనర్ శివసుందర్‌దాస్, వినోద్ కాంబ్లిలు దరఖాస్తుచేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను బిసిసిఐ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## భారీ ధరకు అమ్ముడుపోయిన

# నికోలస్‌పూరన్



**కోచ్చి:** వెస్టిండీస్ మాజీ కెప్టెన్ నికొలస్ పూరన్‌కు లక్ తలుపుతట్టింది. ఐపిఎల్ మినీ వేలంలో పూరన్‌ను రూ.16 కోట్లకు లక్నో సూపర్‌జెయింట్స్ సొంతంచేసుకుంది. వేలం చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడయిన వికెట్‌కీపర్‌గా నికోలస్‌పూరన్ నిలిచాడు. అయితే గత ఏడాది ఫిబ్రవరిలోజరిగిన ఐపిఎల్‌మెగా వేలంలో పూరన్‌ను 10.75 కోట్లకు ఎస్‌ఆర్‌హెచ్ దక్కించుకుంది. 14 మ్యాచ్‌ల్లో 306 పరుగులుచేసిన పూరన్ పెద్దగారాణించకపోవడంతో మినీవేలానికిముందు ఆతడిని వదిలేసింది. రూ.2కోట్ల కనీసధరతో వేలానికి వచ్చి 16 కోట్లకు అమ్ముడుపోవడం పూరన్‌కే సాధ్యం. తర్వాత టి2ఈ0 ప్రపంచకప్‌లోనూ విండీస్ దారుణంగా విఫలం అయింది. ఆతని కెప్టెన్సీలోని వెస్టిండీస గ్రూప్‌దశకే పరిమితం అయింది. తర్వాత వెస్టిండీస్‌కెప్టెన్‌గా తప్పుకున్నాడు. ఇంత నెగిటివ్ ఉన్నా పూరన్‌కు ఎల్లెస్జీ భారీ ధరను వెచ్చించింది.

# 6వేల కోట్లు చెల్లించేందుకు ఫేస్‌బుక్ సిద్ధం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** కేంబ్రిడ్జి అనలిటికాకు యూజర్ల డేటాను అక్రమంగా విక్రయించిందంటూ వచ్చిన వివాదానికి ముగింపు పలికేందుకు ఫేస్‌బుక్ సిద్ధమైంది. ఈ కేసును పరిష్కరించుకునేందుకు 725 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.6వేల కోట్లు చెల్లించేందుకు మాతృ సంస్థ మెటా ముందుకు వచ్చింది. దీనికి ఈ కేసును విచారిస్తున్న న్యాయమూర్తి అనుమతి లభించాల్సి ఉంది. ఒకవేళ అదే జరిగితే ప్రపంచంలో సమాచార గోప్యత నిబంధనల ఉల్లంఘనల కింద చెల్లించిన అత్యధిక జరిమానాగా ఇది నిలుస్తుంది. అలాగే ఓ ప్రైవేట్ ఫిర్యాదును పరిష్కరించుకునేందుకు ఫేస్‌బుక్ చెల్లించిన అతిపెద్ద మొత్తం కూడా ఇదే అవుతుంది. 2018లో ఈ వివాదం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని సంరక్షించడంలో ఫేస్‌బుక్ విఫలమైందని, ఈ కేసులో యూజర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. సంస్థ అంతర్గత సమాచారాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి దానికి సంబంధించిన




ఆధారాలను సంపాదించారు. దీంతో చేసేది లేక మెటా వివాదాన్ని పరిష్కరించుకునేందుకు సిద్ధమైంది. ఒకవేళ విచారణ కోసం పట్టుబట్టి, కేసులో ఓడిపోయి ఉంటే మెటా ఇంకా భారీ మొత్తంలో జరిమానా చెల్లించాల్సి వచ్చేది. ఈ ముప్పును పసిగట్టి మార్క్ జుకర్‌బర్గ్ నేతృత్వంలోని సంస్థ ఉమందే జాగ్రత్తపడింది. యూజర్లు, వాటాదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా వెల్లడించింది. మరోవైపు యూజర్ల డేటా రక్షణకు సంబంధించిన విధానాల్ని సమీక్షించినట్లు పేర్కొంది.

## ఆర్థికవృద్ధికి మద్దతు అవసరం: జయంత్ ఆర్ వర్మ

**ముంబై, డిసెంబరు 23:** భారత దేశ ఆర్థిక వ్యవస్థ 'అత్యంత బల హీనంగా' ఉందని దాని మద్దతుకు మూలధన పెట్టుబడులు, ప్రైవేట్ వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) సభ్యుడు జయంత్ ఆర్ వర్మ అన్నారు. ఆర్థిక వృద్ధికి ప్రధానంగా ఎగుమతులు, ప్రభుత్వ వ్యయం, మూల ధన పెట్టుబడి, ప్రైవేట్ వినియోగం అనే నాలుగు అంశాలు కీలకమని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో ప్రపంచ మందగమనం కారణంగా ఎగుమతుల వృద్ధి తగ్గింది. ఈ నెల ప్రారంభంలో ఆర్‌బిఐ 2023 ఆర్థిక సంవత్సరం కోసం దాని వృద్ధి అంచనాలను ఇంతకుముందు ఉన్న 7శాతం నుంచి 6.8శాతానికి సవరించింది. అయితే ప్రపంచ బ్యాంకు దాని జిడిపి వృద్ధి అంచనాను 6.9శాతానికి సవరించినట్లు వర్మ పేర్కొన్నారు. ఇంకా జయంత్ ఆర్ వర్మ మాట్లాడుతూ, భారత్ ప్రపంచంలోని అనేక ఇతర దేశాల లాగా మాంద్యం ముప్పును ఎదుర్కోలేదని, ఈ రోజు ప్రపంచంలోని ఇతర పెద్ద ఆర్థిక వ్యవస్థల కంటే భారత ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ఉందని అన్నా రు. భారత దేశం డెమోగ్రాఫిక్ డిమాండ్ ప్రయోజనాలను అనుభవిస్తోంది. అందువల్ల దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధిక వృద్ధి అవసరమని



వర్మ సూచించారు. ఈ సంవత్సరం కరెనీ తగ్గుదల వల్ల కరెంట్ ఖాతా లోటు తగ్గుతుంది. కానీ ఇది నియంత్రించదగిన పరిమితుల్లో ఉంటుంది. అలాగే నవంబరులో భారతదేశ ఎగుమతులు 0.59 శాతం నుంచి 31.99 బిలియన్ డాలర్లకు ఫ్లాట్ వృద్ధిని నమోదు చేశాయి. ఈ నెలలో వాణిజ్య లోటు 23.89 బిలియన్ డాలర్లకు విస్తరించినట్లు ఆయన తెలిపారు.

## స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు

### రూ.8 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. వరుసగా నాలుగో సెషన్‌లో నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించక పోవడంతో సూచీలు భారీ నష్టాల్ని మూటగట్టుకున్నాయి. రూపాయి బలహీనతలు, చమురు ధరలు పెరగడం, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడం వంటి పరిణామాలు కూడా మార్కెట్ల సెంటిమెంటును దెబ్బతిశాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న కరోనా కేసులతో పాటు, వడ్డీరేట్లను అమెరికన్ ఫెడ్ మళ్లీ పెంచుతుందనే అంచనాలతో ఇన్వెస్టర్లు సెంటిమెంట్ దెబ్బతిన్నది. దీంతో వారు అమ్మకాలకు మొగ్గుచూపారు. చివరికి సెన్సెక్స్ 980 పాయింట్లు క్షీణించి 59,845 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 320 పాయింట్లు నష్టపోయి 17,806 పాయింట్ల వద్దకు చేరింది. దీంతో ఒక్కరోజే దాదాపు రూ.8లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. ఒక్క టైటాన్ కంపెనీ మాత్రమే తటస్థంగా ముగిసింది. మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిసాయి. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎస్‌బిఐ,న బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, ఐటిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి సంస్థల షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.82 రూపాయల వద్ద నిలిచింది.



# వాణిజ్యం

## ముఖేష్ చేతికి రిలయన్స్ ఇన్‌ఫ్రా

**ముంబై, డిసెంబరు 23:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీ కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ విక్రయం పూర్తయింది. కంపెనీ ఆస్తులను దక్కించుకున్నది ఎవరో కాదు సోదరుడు ముఖేష్ అంబానీ కావడం విశేషం. దీంతో జియో అనుబంధ రిలయన్స్ ప్రాజెక్ట్ అండ్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ చేతికి రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ ఆస్తులు చేరుకున్నాయి. అనిల్ అంబానీకి చెందిన టవర్స్ అండ్ ఫైబర్ ఆస్తులను 100 శాతం వాటాను రూ.3,720 కోట్లకు టెలికం దిగ్గజం రిలయన్స్ జియో ఎట్టకేలకు దక్కించుకుంది. ఇందుకోసం జియో అనుబంధ సంస్థ డబ్బును ప్రత్యేక ఎస్‌బిఐ ఎస్క్రో అకౌంట్లోకి జమ చేసింది. దీంతో దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న 43,540 మొబైల్ టవర్లతో పాటు 1.78లక్షల కిలోమీటర్లు పొడవైన ఫైబర్ ఆస్తులు జియో వశం చేసుకుంది. అనిల్ అంబానీకి చెందిన అనేక కంపెనీలు లిక్విడిటీ ప్రక్రియను ఎదుర్కొంటున్నాయి. అయితే ఈ కంపెనీలకు దక్కించుకునేందుకు చాలా కంపెనీలు పోటీ పడుతున్నాఇయ. ఇందులో భాగంగా రిలయన్స్ నావల్ డిఫెన్స్ అండ్ ఇంజినీరింగ్ వ్యాపారాన్ని కొనుగోలుకు హాజెల్-స్వాన్ కన్సార్టియం ప్రపోజ్ చేసిన ప్రణాళికను నేషనల్‌కంపెనీ లా ట్రిబ్యునల్‌ను అంగీకరించింది. అహ్మదాబాద్ ప్రత్యేక బెంజ్ శుక్రవారం ఆమోదాన్ని తెలిపింది. ఇదే క్రమంలో జిందాల్ స్టీల్ అండ్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దాఖలు చేసిన అప్పీళ్లను ఎన్‌సిఎల్‌టి తిరస్కరించింది. రిలయన్స్ నావల్‌కు చెందిన దాదాపు 95శాతం రుణదాతలు అనుకూలంగా ఓటు వేయడంతో హాజెల్ మర్కంటైల్ కన్సార్టియం రిజల్యూషన్ ప్లాన్ ఇప్పటికే ఆమోదించబడింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో రిలయన్స్ జియో జతకట్టింది. ఐఒసి పెట్రోల్ బంకులకు అవసరమైన నెట్‌వర్క్ సర్వీసుల నిర్వహణ బాధ్యతలను రిలయన్స్ జియో చేతికి దక్కాయి.



## 'ద్రోణాచార్య' లిస్టింగ్ అదుర్స్

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లో భారీ నష్టాలు నమోదవుతున్న తరుణంలో లిస్ట్ అయిన ద్రోణాచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ కంపెనీ షేర్లు ప్రీమియంలో జాబితా కావడంతో ఇన్వెస్టర్లు భారీగా లాభపడ్డారు. తొలిరోజు 93 శాతం ప్రీమియంతో లిస్ట్ అయిన ద్రోణాచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ షేర్ల రికార్డు కొనసాగి రూ.54 షేర్ రూ.102 వద్ద లిస్ట్‌కావడంతో పాటు ఆ తర్వాత 5శాతం అప్పర్ సర్క్యూట్‌కి చేరి రూ.107.10 స్థాయికి చేరుకున్నాయి. ఇలీవటి కాలంలో వచ్చిన కొన్ని ఐపిఒల పనితీరు బాగానే ఉన్నప్పటికీ ఈ రేంజ్ ప్రాఫిట్స్ అందించలేకపోయాయి. చిన్న ఐపిఒగా వచ్చిన ఈ కంపెనీ షేర్లను పొందేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కూడా మక్కువ చూపారు. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 330 సార్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. డిసెంబరు 13 నుంచి 15 వరకు తెరచి ఉన్న ఐపిఒ శుక్రవారం లిస్ట్ అయింది. ఇదే క్రమంలో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 287.40 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. మార్కెట్లోకి వచ్చిన ఎస్‌ఎంఇ ఐపిఒ అయిన ద్రోణాచార్య గ్రే మార్కెట్లో విపరీతమైన బూమ్ కలిగి ఉంది. డిసెంబరు 23న లిస్టింగ్ సమయంలో స్టాక్ అసలు ఇష్యూ ధర రూ.54 ఉన్నప్పటికీ, 134శాతం లాభంతో స్టాక్ రూ.126 వద్ద స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ కావచ్చని ఇన్వెస్టర్లు అంచనావేశారు. ఇది గనుక జరిగితే తొలిరోజే లక్ష రూపాయలు పెట్టుబడులుపెట్టిన ఇన్వెస్టర్ల సంపద రెండింతలు అంటే రూ.2 లక్షలు అవుతుందని భావించారు. మార్కెట్లు ఈరోజు తీవ్ర నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ షేర్ మంచి పనితీరును కనబరిచింది.

## ఫోన్‌పే ఇకపై భారతీయ కంపెనీయే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** వాల్‌మార్ట్ అధీనంలోని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ తనలో భాగమైన ఫోన్‌పే యాజమాన్య విభజనను పూర్తిచేసింది. దీంతో ఇకపై ఈ రెండు సంస్థలూ విడివిడిగా తమ కార్యకలాపాలను కొనసాగించనున్నాయి. ఐపిఒకి సన్నాహాలు చేసుకుంటున్న ఫోన్‌పే వచ్చే యేడాది భారీ ఎత్తున నిధులను సమీకరించుకునే యోచనలో ఉంది. అదే జరిగితే భారత్‌లోనే అతిపెద్ద ఫిన్‌టెక్ అంకుర సంస్థగా అవతరించనుంది. యాజమాన్య విభజనవల్ల ఇరుకంపెనీల ఎంటర్‌ప్రైజ్ విలువ పెరిగి వాటాదారులకూ ప్రయోజనం చేకూరుతుందని సంయుక్త ప్రకటనలో ఫ్లిప్‌కార్ట్, ఫోన్ పే వెల్లడించాయి. తాజా విభజన ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం వాటాదారులుగా ఉన్న వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫ్లిప్‌కార్ట్ సింగపూర్, ఫోన్ పే సింగపూర్, ఫోన్‌పే ఇండియాలో నేరుగా వాటాలు కొనుగోలు చేశాయి. దీంతోఫోన్‌పే పూర్తిగా భారత్‌కు చెందిన దేశీయ కంపెనీగా అవతరించింది. అక్టోబర్‌లోనే ఈ సంస్థ తమ నమోదిత కార్యాలయాన్ని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించింది. ఫోన్‌పే ప్రస్తుతం నిధుల సమీకరణ కోసం మాతృసంస్థ వాల్‌మార్ట్ సహా జనరల్ అట్లాంటిక్, ఇతర వాటాదారులతో చర్చలు జరుపుతోంది. 700 మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్ల సమీకరించే యోచనలో ఉంది. ఇదే జరిగితే ఫోన్ పే విలువరెండింతలై 12బిలియన్ డాలర్లకుచేరుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భారత్‌లో రేజర్‌పే 7.5 బిలియన్ డాలర్ల అతిపెద్ద ఫిన్‌టెక్‌గా ఉంది. నిధుల సమీకరణలో ఫోన్‌పే విజయవంతమైతే విలువపరంగా రేజర్‌పేను అధిగమిస్తుంది. ఈ నిధులతో ఫోన్‌పే తమ కార్యకలాపాలను మరింత విస్తరించనుంది.

## ఎయిర్‌ఏసియా చీఫ్‌గా అలోక్ సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎయిర్ ఇండియాలో కాస్ట్ ఎయిర్‌లైన్ సిఇఒగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సిఇఒ అలోక్ సింగ్ జనవరి 1 నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎయిర్ ఇండియా ఎల్‌సిసిలో ఎయిర్‌ఏసియా ఇండియాతో పాటు ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి. ఎయిర్‌ఏసియా ఇండియా ప్రస్తుత సిఇఒ సునీల్ భాస్కరన్ ఇక నుంచి ఏవియేషన్ ట్రైనింగ్ అకాడమీకి నాయకత్వం వహిస్తారు. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియాఇండియా, విస్తారాకంపెనీలు టాటాగ్రూప్‌లో భాగం.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.